అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహిస్తాం

కనకాల కట్ట మైసమ్మ ఆలయం కమిటీ



నవతెలంగాణ-అడిక్‌మెట్

కనకాల కట్టమైసమ్మ ఆలయంలో ఆషాడమాసం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో సాంబశివరావు, చైర్మెన్ గౌతమ్ కుమార్ తెలిపారు. ఆషాడం బోనాల ను పురస్కరించుకొని లోయర్ ట్యాంక్ రోడ్డు కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఈవో సాంబశివరావు చైర్మన్ గౌతమ్ కుమారులు హాజరై మాట్లాడుతూ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం అతి ప్రాచీనమైనదని, ఆషాడ మాసం లో జరుగు బోనాల ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. 16వ తేదీన బోనాలు 17వ తేదీన రంగం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలలో గంగ తెప్పోత్సవం, గావు కళ్యాణం తో పాటు పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి అన్నారు.

బోనాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలోని మహంకాళి బోనాల జాతర వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న గన్ ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, గోషామహల్ మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గుప్తా. దిలీప్ ఘణటే, ఆనంద్ కుమార్ గౌడ్, బిజిని శ్రీనివాస్, రమేష్ గుప్తా, సురేష్ ముదిరాజ్, ఏ.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- ఆర్వో ప్లాంటు 23వ వార్షికోత్సవ వేడుకల్లో
- ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్
- డాక్టర్ బి.నాగేందర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేం దర్ అన్నారు. ఆస్పత్రిలో భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి, హే ల్పే నీడి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్వో ప్లాం టు 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాఆరోగ్య కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఎంతోమంది చికిత్సలు పొందు తున్న పేద, మధ్యతరగతి రోగు లకు, సహాయకులకు ఆస్పత్రి ప్రాంగణంలో ఉచిత ఆర్వో మంచి నీటిని బాస్ సంస్థ అందించడం అభినందనీయమన్నారు. ప్రతి రోజు వివిధ రాష్ట్రాలనుండి వచ్చే రోగులకు, వారి సహాయకులకు 15వేల లీటర్ల మంచి నీటిని ఉచితంగా సేవ చేస్తూ, ఆర్వో ప్లాం టునకు సహకరించిన దాతలను శాలువాతో సన్మానించి, మెమో ంటోస్ అందజేశారు. మంచినీటి సేవతో పాటు రోగులను తరలించేందుకు వీల్ చైర్స్, స్ట్రెచర్లను అందించడం అభినందనీ యం అన్నారు. ప్రభుత్వం రోగులకు మెరుగైన చికిత్స, సేవలు పెం పొందించడానికి నూతన భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి రోజు రోగులు, వారి సహా యకులకు 15వేల లీటర్ల ఉచిత మంచినీళ్ల పంపిణీ చేస్తున్నామన్నా రు. ఈ వేడుకలను బీఆర్ఎస్ గోశామహల్ ఇంచార్జి నంద్ కిషోర్ వ్యాస్ బిలాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్స్ శంకర్ యాదవ్, బాస్ ప్రతిని ధులు, ఆస్పత్రి వైద్యులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ఏసీపీ దేవేందర్, , ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి ఎం.రాకేష్, హెల్పీనీడి ప్రతినిధులు నర్సింగ్ రావు, విజేందర్ రెడ్డి, కె.రాజు, ఉస్మానియా ఆరెమ్మోలు డాక్టర్.శేషాద్రి, డాక్టర్.రఫీ, దేవర రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ ఆదేశాలను అధికారులు అమలు చేయాలి'

- ఈనెల 15న ఓయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహాధర్నా



నవతెలంగాణ-ఓయు

రాష్ట్రవ్యాప్తంగా 12యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల రాక సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ. ఈనెల 15న, ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫె. సర్ల జేఏసీ రాష్ట్ర నాయకులు తెలిపారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మహాధర్నా పోస్టర్స్ ఓయూ గణిత శాస్త్ర ప్రొఫెసర్ కిషన్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కలిసి ఆవిష్కరించారు. అనం తరం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఏ పరశురాం, వర్కింగ్ చైర్మన్ డాక్టర్ డి. ధర్మతేజ, కో చైర్మన్ డాక్టర్ రాందాస్ నాయక్ లు మాట్లా డుతూ గత ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలలో బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ తమను పట్టించుకోవడం లేదన్నారు. అందువల్ల వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకుని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టామని చెప్పారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా 12యూనివర్సి టీల నుంచి కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు హాజరవుతు న్నారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ డి తిరు పతి, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.విజయ్ కుమార్, డాక్టర్ పరమేశు, మోడెం రమేష్, తదితరుల పాల్గొన్నారు.

రాష్ట్ర పోలీస్ శాఖతో బ్యాంక్ ఆఫ్ బరోడా' అవగాహనా ఒప్పందం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతదేశంలోని అగ్రగామి ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా తెలంగాణ పోలీస్ శాఖ సిబ్బందికి "బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజ్" అందించ డానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖతో అవగాహన ఒప్ప ందం (ఎంఓయు) కుదుర్చుకున్నట్లు గురువారం బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రకటించింది. ఒప్పందంలో భాగంగా తెలం గాణ పోలీస్ శాఖ సిబ్బందికి ఉచిత సమగ్ర వ్యక్తిగత ప్ర మాద బీమా కవర్ (పిఏఐ) హెూదా రిటైల్ పై ప్రత్యేక ఆఫర్‌ను డెబిట్, క్రెడిట్ కార్డు సేవలతో పాటు అనేక ప్రత్యేక ప్రయోజనాలను బ్యాంక్ అందించనుంది. ఖాతాధారు ప్ర మాదవశాత్తు మరణిస్తే రూ.1.05 కోట్ల వరకు విధి నిర్వాహయేతర సమయంలో మరణిస్తే రూ.90 లక్షల వర కు శాశ్వత వైకల్యం రూ.60 లక్షల వరకు పాక్షిక వైకల్యం రూ.30 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద భీమ అందించ నుంది. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజన్ కుమార్ (ఐపీఎస్)తో అవగాహన ఒప్పం దం ఆమోదం పొందిన తర్వాత తెలంగాణ పోలీస్ శాఖ తరపున ఏడిజిపి సంక్షేమం, క్రీడలు, అభిలాష బిస్త్ (ఐపీఎస్), బ్యాంక్ ఆఫ్ బరోడా తరపున జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ హైదరాబాద్ రితేష్ కుమార్ మధ్య ఎంఓయు ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

బధిరులు, వికలాంగులకు

ఆర్టీసీలో 4శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

- రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగాలను భర్తీ చేయాలి
- షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణ సముదాయాలు కేటాయించాలి
- డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌ఆర్టీసీ పరిధిలోని ప్రభుత్వ కాంటాక్ట్ ఉద్యోగాల్లో, పబ్లిక్ స్థలాలు పార్కింగ్ దుకాణ సముదా యంలో నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వలన వికలాంగులు చాలా నష్టపోతు న్నారని , అన్ని వర్గాల వారు ఉద్యోగం ఉపాధి పొందుతున్నారని, ఏ ఒక్క బధిర వికలాంగులకు ఉద్యోగం ఉపాధి కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ తెలంగాణ స్టేట్ కమిటీ విమర్శించింది. ఈ మేరకు గురువారం వికలాంగుల చట్టం -2016 ప్రకారం ఆర్టీసీలో వికలాంగులకు సమాన అవకాశాల కోసం నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని బస్సు భవన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా బధిరులు, వికలాంగులు సొసైటీ జెండాలు పట్టుకొని సైగలు చేసుకుంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ అధ్యక్ష , కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్, వి భారతి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, మహమ్మద్ మున్నా బస్‌భవన్ లో ఆర్టీసీ ఎండి సజ్జనార్ కలిసి వినతి పత్రం అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో బస్ స్టేషన్ పరిధిలో వేలాది షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయాలు ఉన్న ఏ ఒక్క బధిర వికలాంగులకు ఉద్యోగంతో పాటు సముదాయాలు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేసి ప్రభుత్వ కాంటాక్ట్ బధిర వికలాంగులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డేఫ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, మహమ్మద్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి!

-టీటీయూసీ నేతలు,కార్మికులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వాలని, అవకాశం ఇస్తే లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని టీటీయూసీ నేతలు తెలిపారు. టికెట్ ప్రకటించేదాకా మా పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని ఇప్పటికైనా వారికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాల్సిందేనని ముక్తకంఠంతో టీటీయూసీ నేతలు, కార్మిక సంఘల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా గులాబీ పార్టీలో ఒకరిగా ఉంటూ సీఎం కేసీఆర్కు నాటి నుంచి నేటిదాకా వెన్నంటి నిలుస్తున్న టీటీయూసీ వ్యవస్థాపక అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కచ్చి తంగా కేటాయించాలని కార్మిక నేతలు, కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా టీటీయూసీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నాను నాయక్ మాట్లాడుతూ.. తార్నాకలో తొలి జెండా ఎగురవేసి వేలాది మందితో ఆనాడే సభను నిర్వహించిన సమర్థుడు శోబాన్ రెడ్డి అని గుర్తు చేశారు. సీనియర్ నాయకులు కుమార్ మాట్లాడుతూ.. ఎంతోమందికి పదవులు వచ్చినా శోభన్ రెడ్డి మాత్రం ఓపికతో పని చేసుకుంటూ వెళ్లారని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయ కులు ఎస్ఎన్ రెడ్డి, సుదర్శన్, మేకల సోమిరెడ్డి, అడాల శివ కుమార్,ఆటో యూనియన్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, టిటియుసి మహిళా నాయకులు మంజుల, విజయ డైరీ యూనియన్ నాయకులు, పలు జిల్లాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్ష పదవికి తులసి శ్రీనివాస్ రాజీనామా



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడిగా తన పదవికి రాజీనామా చేసినట్లు తులసి శ్రీనివాస్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల సమాఖ్యకు పూర్తి సమయం కేటాయించ లేకపోవడం వల్ల బుధవారం తన రాజీ నామా లేఖను రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మకు పంపించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత 9 సం.లుగా తనపై ఉంచిన బాధ్యతను శక్తి మేరకు నిర్వర్తించానని పేర్కొన్నారు. ఈనెల 9న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన బ్రహ్మణ గర్జనలో బ్రాహ్మణుల డిమాండ్లను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకురావడంలో సఫలీకృతం అయ్యినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జెఎఫ్‌ఆర్ఓపీఎస్ హైదరాబాద్ జిల్లా కమిటీ

- 23న జరిగే రాష్ట్రస్థాయి ఐక్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- సిటీబ్యూరో

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ ఆర్ఓపిఎస్) హైదరాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం నాంపల్లిలో 23న జరిగే రాష్ట్ర ఐక్య సదస్సు పోస్టర్ ను హైదరాబాద్ జిల్లా నాయ కులు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, టీ పీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు మల్లయ్య, వినోద్ కుమార్, టీఆర్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షఢ్రక్ లతో పాటు నాయకులు సీతారామశాస్త్రి, విద్యావతి,రేణుక, అన్నపూర్ణ, కామేశ్వరి, సోమిరెడ్డి తదితరులు కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 2004 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, దీని కోసం జరిగే పోరాటంలో జె ఎఫ్ ఆర్ ఓపిఎస్ అగ్రభాగాన ఉంటుందని తెలియజేశారు. జూలై 23వ తేదీన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 33 జిల్లాల ఉద్యోగ, ఉపాధ్యాయులతో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని దీనికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు



- ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-ఓయు

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు దోపి డీ నియ ంత్రించాలని, ప్రభుత జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించి,మౌలిక సదుపా యాలు మెరుగుపరచాలని తదితర డిమాండ్స్‌తో (జూలై12, బుధవారం) వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించిన విద్యా సంస్థ ల బంద్ నిర్వహించారు. ఈ బంద్‌ను పోలీసులు విద్యా ర్థులపై ప్రభుత్వ నిర్బంధాన్ని , ఖమ్మం జిల్లాలోని విద్యా ర్థి నాయకులపై కార్పొరేట్ విద్యాసంస్థలలోని ప్రైవే ట్ గుండాల దాడులను నిరసిస్తూ ఓయూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఓయు ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్.సుమంత్, కె.స్వాతి (పీడీఎస్‌యూ),అంజి,రవి,శ్రీను(ఎస్.ఎఫ్.ఐ),సత్య, ఉదయ్ (ఏఐఎస్ఎఫ్),అఖిల్(పీడీఎస్‌యూ విజృంభణ)లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం సమస్యలకు నిలయాలుగా మారయనేది స్వయంగా ముఖ్యమంత్రి మనవడు హిమాన్ష్ చెబుతున్నాడు అంటే కేసీఆర్ ప్రభు త్వం ఎంత అసమర్థ పాలన చేస్తుందనేది తేటతెల్లం అయ్యి ందన్నారు. అకడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యి నెలలు గడుస్తున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూని ఫాం, జూనియర్ కళాశాలలోమధ్యాహ్న భోజనం వసతి కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి సమస్య లు పరిష్కరించాలనీ డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధం గా ఆందోళన చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయ కులపై హైదరాబాద్‌లో, వివిధ జిల్లాలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి లాఠీఛార్జ్ చేశారని, అక్రమంగా అరెస్టు చేశారు అని అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక ప్రకటించి, ఆచరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చా రు. పీడీఎస్‌యూ,ఓయూనేతలురుక్మత్ పాషా పాల్గొన్నారు.

'డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు..?

- టెట్ పరీక్షలు 45 రోజులలో పూర్తి చేయాలి
- ఆర్.కృష్ణయ్య డిమాండ్
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత 7 ఏండ్ల కాలం నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ జాడలేదని, డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడూ జారీ చేస్తారని రాజ్య సభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ మేరకు గురువారం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో వందలాది మంది నిరుద్యోగులతో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ, టెట్ పరీక్షలు 45 రోజులలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సైఫాబాద్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాల యాన్ని ముట్టడించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో 44 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు లేక విద్య ప్రమా ణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర 23 సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులో వెనుకబడి పోతున్నారని, పాఠశాల విద్యా నిర్వీర్యమవు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్షలు 45 రోజులలో పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీలు ఉన్న భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్ అటు నిరు ద్యోగుల జీవితాలతో ప్రభు త్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే 45 రోజులలో టెట్ పరీక్షల నోటిఫికేషన్ జారీ చేసి 44 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, లేకపోతే ప్రగతి భవన్, సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు భూపేష్ సాగర్, అనంతయ్య, సి.రాజేందర్, భాస్కర్, అనిల్, రామకృష్ణ పాల్గొన్నారు.



తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి నిర్వహించిన పూజా కార్యక్ర మంలో పా ల్గొన్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలే రు వెంకటేశ్, సీని య ర్ నాయకులు పులి జాల గేల్వెయ్య, ఎర్రబోలు నరసిం హారెడ్డి, మిరియాల రవీందర్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



ఆషాడ మాసం బోధనల సందర్భంగా బేల మాతేశ్వరి ముత్యాలమ్మ దేవాలయంలో గురువారం అమ్మవారికి లక్ష పుష్పాలతో లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అధ్యక్షుడు పటేల్ సదానంద యాదవ్. పొట్టేల్ రాము యాదవ్. హెూటల్ శ్రీనివాస్ యాదవ్. పొటెల్ కృష్ణ యాదవ్ లా ఆధ్వర్యంలో జరిగింది.

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ప్లాట్ ఫామ్ 65లో రైల్వే ఫీస్ట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతీయ రైల్వే సిబ్బందికి తన వంతు బాధ్యతగా18శాతం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిన ప్లాట్ ఫామ్ 65 రేల్వఫీస్ట్ తెలిపింది. భారతదేశంలోని అతిపెద్ద టాయ్-ట్రైన్-నేపథ్య రెసారెంట్ అయిన ప్లాట్‌ఫామ్ 65,అంకిత భావంతో పనిచేసే బారతీయ రైల్వే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 18 శాతం ప్రత్యేక తగ్గింపును గురువారం ప్రకటించింది. మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపకులు సద్గుణ్ పథ కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే ఉద్యోగుల కోసం ప్రత్యేక తగ్గింపు గురించి మరింత సమాచారం కోసం, ఈ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

బోనాల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ - అడిక్ మెట్

ఆషాడ మాసం బోనాల పండుగ జాతర ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సూచించారు. గాంధీనగర్ డివిజన్ పరిధిలోని దేవాలయాల వద్ద జిహెచ్ఎంసి ద్వారా నిర్వహిస్తున్న జాతర ఏర్పాటు పనులను కార్పొరేటర్ పర్యవేక్షిం చారు. మాట్లాడుతూ. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ దీపాల అలంకరణ దేవాలయాల వద్ద గుంతలు లేకుండా రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, రఘు యాదవ్, సత్యేందర్,సాయి కుమార్ ,ఆనంద్ రావు, బస్తీ వాసులు, చెన్నయ్య,శివ,సాయి వెంకట్, వసంత, భవాని,చెంద్ర కల,లక్ష్మీ భాయ్, ఎలక్ట్రికల్ సిబ్బంది, రాజు, నాయక్ వారి బృందం పాల్గొన్నారు.

భోలక్‌పూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని భోలక్ పూర్ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ అధ్యక్షులు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరిమా మసీదు నుండి అంజుమన్ పాఠశాల వరకు నిర్మిస్తున్న వీడిసిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ గౌసుద్దీన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోలక్పూర్ డివిజన్లో గత 30 సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ,రోడ్ల నిర్మాణం అభివృద్ధికి నోచుకోలేదని వీర్య కాలింగ్ కంగా పెండింగ్లో ఉన్న సమస్యలన్నీటిని యుద్ధ ప్రాతిపదికతను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కాంగ్రెస్ హయాంలో బోలక్ పూర్ డివిజన్‌కు నిధులు విడుదల అయ్యాయి తప్ప అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. డివిజన్ నాయ కులు కే.ఎం.సాయి, శంకర్ గౌడ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ వ్యవస్థ పై దృష్టి సారించండి

దూసరి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ వ్యవస్థ పై అధికారులు దృష్టి సారించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఆక్వా హెూటల్ సమీపంలో గత కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్య నెలకొన్నది అని దానివలన ప్రజలకు ఇబ్బ ందులు పడుతున్నారని గుంతలు గుంతలుగా ఉన్నటువంటి రోడ్డుని తొలగించి సమస్య పరిష్కారానికి సీసీ రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు.

బోనాల ఉత్సవాలకు ఆహ్వానం



ఈనెల 16 న బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలో బతుకమ్మ కుంటలో మైసమ్మ ఆలయంలో నిర్వహించే బోనాల వేడుకలకు రావాలని ఆహ్వానం పత్రికను అంద జేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల శివకుమార్, బాగ్ అంబర్ పేట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్ సీనియర్ నాయకులు కోట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీనగర్‌లోని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్ రాజీవ్ గాంధీనగర్‌లోని సం భావ్య ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతుందని పరిరక్షిం చాలని గురువారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని ,కో ఆప్షన్ సభ్యులు వాణి శ్రీనివాస్, సయ్యద్ సలీం, ముస్లిం మైనారిటీ సభ్యు ల నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీ నియర్ నాయకులు చంద్రగిరి సతీష్, శ్రీనివాస్, బాచుపల్లి ముస్లింషకీల్, సలీం, ఫారుక్, పాషా, శంషుద్దీన్, సగీర్, చాంద్, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధనరాజ్ యాదవ్‌ను కలిసిన మైనార్టీ సభ్యులు

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కో ఆప్షన్ సయ్యద్ సలీం, ఎస్ఎంసీ మైనారిటీ సభ్యులు సాయినగర్‌లో ముస్లిం మైనారిటీ సోదరులకు వారికీ కేటాయించిన స్థలానికి సహకరించినందుకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ని గురువారం నిజాంపేట్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, ఈ ఎస్ఎంసి మైనారిటీ ప్రెసిడెంట్ ఖాన్, జెనరల్ సెక్రటరీ ఎమ్ ఏ నబీ షరీఫ్, ఫేస్ -1 మజీద్ ప్రెసిడెంట్ పాషా బాయ్, ఫేస్ -2 మజీద్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

2014 ప్రకారమే 59 జీవోను అమలు చేయాలి

- సీపీఐ(ఎం)కార్యదర్శి యస్ .కె.బురాన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



2014 ప్రకారం జీవో 59ను అమలు చేయాలని సీపీఐ(ఎం) గాజుల రామారం డివిజన్ కార్యదర్శి ఎస్. కె.బురాన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గాజులరామారం పార్టీ కార్యాలయంలో గురువారం సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నివసిస్తున్న ఇండ్లకు జీవో 58 ప్రకారం దర ఖాస్తు చేసుకుంటే ఉచితంగా పట్టాలిస్తామని, అధికార పార్టీ నాయ కులు, ప్రజాప్రతినిధులు, ప్రజల దగ్గరకు వెళ్లి ప్రచారం చేయడం జ రిగిందన్నారు. జీవో 59 క్రింద క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి అం దరిని దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రోత్సహించారని దరఖాస్తు చేసుకున్న తర్వాత జీవో 2014 ప్రకారమే రిజిస్ట్రేషన్ డబ్బులు చెల్లి ంచాల్సిందిగా ఆర్భాటంగా ప్రకటనలు చేస్తూ, అధికార యంత్రాం గం చెప్పింది. దాని ప్రకారం ప్రజలందరూ కూడా దరఖాస్తు చేసుకో వడం జరిగిందని తీరా చూసేవరకు అధికార యంత్రాంగం రూ. 12,2 00 ఒక గజానికి చెల్లించాలని నోటీసులు జారీ చేశారన్నారు. తర్వాత కొన్ని రోజులకు ప్రభుత్వానికి నోటీసు డబ్బులు చెల్లించలేద ని, జేసీప్‌లు తీసుకువచ్చి అక్కడక్కడ కూల్చివేతలు చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విధంగా పేదల ఇండ్లను కూల్చివేయడం ఖండిస్తున్నామన్నారు. జీవో 2014 ప్రకారం 125 గజాలకు ఉచితంగా పట్టాలు ఇవ్వాలని, 121 నుండి 250 గజాల వరకు 25 శాతం చొప్పున 251 నుండి 500 గజాల వరకు 50 శాతం చొప్పున 501 నుండి 1000 గజాల వరకు 75 శాతం చొప్పున 1001 గజాల నుండి 100 శాతం చెల్లించే విధంగా ఉందన్నారు. 2014 జీవో ప్రకారం అప్పుడు గజానికి భూమి ధర, 5,000 ఉన్నదాని ప్రకారం రిజిస్ట్రేషన్ చేయకుండా ప్రజలపై జీవో 59 కింద దరఖాస్తు చేసు కున్న వారికి మార్కెట్ ధర ఏకాయికి 12,200 గజానికి నిర్ణయించి చెల్లించమంటే ప్రజలు తమ ప్లాటును తామే కొనుగోలు చేసినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని జీవో 2014 ప్రకారం 5,000 గజానికి రిజిస్ట్రేషన్ చేయాలని అందులో కూడా కొద్దిగా తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న జీఓ ప్రకా రం 80 గజాలకు సుమారు రూ.9,76,000 కంటే ఎక్కువ ఖర్చు వస్తుందని అన్ని డబ్బులు పేద మధ్య తరగతి ప్రజల దగ్గర ఉంటె రేకుల రూముల్లో ఎందుకుంటారని పక్కా ఇండ్లు నిర్మించుకోరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయంటే కాకులను కొ ట్టి గద్దలకు వేసేలా ఉన్నయన్నారు. జీవో58-59ను సవరించక పోతే ప్రభుత్వం భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ప్రజల మోసం చేస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభు త్వానికి పడుతుందన్నారు. ఇదే విధంగా కూల్చివేతలు జరిగినట్లయి తే బాధితులను సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని చెప్పారు. పేదలను నమ్మించి మోసం చేయ డాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తు బాధితులకు అండగా నిలబడతామన్నారున. సీపీఐ(ఎం) కుత్బు ల్లాపూర్ మండల కమిటీ సభ్యులు సలీం, డివిజన్ కమిటి సభ్యులు జాకీర్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



రెగ్యులర్‌గా చదవకుండానే, తరగతులకు హాజరవ్వకుండానే ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లను పూర్తి చేస్తే ఎంతో గొప్ప అవకాశం, ఒక్క ఆదివారం మాత్రమే క్లాసులు ఉంటాయి. ఇలా ఏడాదిలో 30 రోజుల పాటు క్లాసులకు హాజరైతే చాలు. ఇక వార్షిక పరీక్షల్లో ఐదు ప్రశ్నపత్రాలు మాత్రమే ఉంటాయి. మనకు నచ్చిన.. ఇష్టం ఉన్న సబ్జెక్టులే ఎంచుకొని పరీక్ష రాయవచ్చు. ఇక పదో తరగతి పూర్తికాగానే మరో రెండేండ్ల వ్యవధిలోనే ఇంట ర్మీడియట్ చదువొచ్చు. ఆ తర్వాత ఈ సర్టిఫికెట్లతో ఉన్నత విద్యనభ్యసించొచ్చు. ఇలాంటి చక్కటి అవకాశం కల్పిస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రవేశాలకు రంగం సిద్ధమైంది. అందులో భాగంగానే సుభాష్‌నగర్ వివేకానంద విద్యా మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండవ శ్రీనివాస్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 -24 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు ఈనెల 10న నోటిఫికేషన్ విడుదలైందని, అదే రోజు నుంచి ప్రవేశాలకు దరఖాస్తు తీసుకుంటున్నమన్నారు. ప్రవేశాల షెడ్యూల్ వి వరాలిలా ఉన్నాయి. అడ్మిషన్ షెడ్యూల్ విడుదల : 10-7-2023, ప్రవేశాలకు గడువు: 10-8-2023 అభ్యర్థులు అడ్మిషన్ పొందవచ్చునని పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్లు: 9866134372 , 9849734372 కు సంప్రదించవచ్చు అన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలి

- కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి .విజయ శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం చంద్ర నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో రంగారెడ్డి నగర్ డివిజన్‌లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు చేయించాలని ఆ బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు తీసుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఓటు వేసే ఓటర్ల జాబితా సేకరించి, వారిని వాళ్ళ ఏరియా ప్రకారం బూత్‌లో ఓటు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ ఇంటీ ఇంటీకి వెళ్లి ఓటరు సర్వే చేయాలని తెలిపారు. ఓటర్లకు ఎటువంటి సందేహాలు వచ్చిన సలహాలు సూచనలు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, డివిజన్ ప్రెసిడెంట్, డివిజన్ నాయకులు బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావడం ఖాయం



- టీపీసీసీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని టీపీసీ సీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోగల ఉమాదేవి నగర్, ఎన్టీఆర్ నగర్ 'బి'లో గల బీఆర్ ఎస్, బీజేపీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి సుమారుగా 150 కుటుంబాలు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గురువారం వారికి కాంగ్రెస్ పార్టీ కం డువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమ ంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చిన్న, పెద్ద, యువత ప్రతి ఒక్కరు చూపించినటువంటి ఉత్సాహం, ఆదరణ ఎం తగానో ఆనందం కలిగించిందన్నారు. అదేవిధంగా నూత నంగా చేరిన కార్యకర్తలు, నాయకుల్లో కాంగ్రెస్ పార్టీని గెలి పించాలని ఆరాటం చూస్తుంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవే యడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీ జేపీల పాలనకు రాష్ట్ర ప్రజలు చిమర గీతం మారడానికి సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మొహమ్మద్, తోపాటు మహిళ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విజ్ఞాన యాత్ర

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన వినోద యాత్ర, సనోఫీ ఫార్మా సౌజన్యంతో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదిక నిర్వహించారు. విజ్ఞానయాత్రలో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి గురువారం బిర్లా ప్లాంటోరియం, బిర్లా సైన్స్ మ్యూజియం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, దినకర్, ప్రసన్న భారతి లైవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ ప్రశాంత్, సనోఫీ ఫార్మా ప్రతినిధులు జన విజ్ఞాన వేదిక నాయకులు శంకర్ రావు, సీహెచ్, మల్లయ్య చారి, బాల పీర్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిగమించాలి

- యువ నాయకులు క్యాతం మధుకృష్ణ
- విద్యార్థులకు ఉచిత బస్ పాసులు పంపిణీ

నవతెలంగాణ-శామీర్‌పేట



చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులు ఇష్టముతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని యువ నాయకులు క్యాతం మధుకృష్ణ విద్యార్థులకు సూచించారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస ప్రభాకర్ ఆధ్వర్యంలో, ధాత గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ విద్యార్థులకు ఉచిత బస్ పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ హాకింపేట బస్ డిపో మేనేజర్ భవభూతి హాజరయ్యారు. ఈ సందర్భంగా దాత మధుకృష్ణ మాట్లాడుతూ... స్కూల్ వద్ద బస్ ఆపాలని రిక్వెస్ట్ చేసి బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా 10ని॥ వ్యవధికోసారి మూడు సర్వీసులు నడుస్తున్నయన్నారు. అలాగే 04-10ని॥ సికింద్రాబాద్ నుండి సర్వీస్ బయలుదేరితే తరువాత 05-45ని॥ వరకు బస్సు సౌకర్యం లేదని దీనితో స్టూడెంట్స్, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాయంత్రం 4:45- 05 గం ॥ సమయంలో సికింద్రాబాద్ గురుద్వార నుండి బస్ సర్వీస్ నడిచెలా చూడాలని డీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే డీఎం సానుకూలంగా స్పందించిన సర్వీసు వచ్చేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింగం ఆంజనేయులు, హాకింపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఏడీసీ జనరల్ రమణ, వెంకటస్వామి, కండక్టర్ అప్పాల భాస్కర్, గ్రామ పెద్దలు మాడమైన సత్యనారాయణ, ఉపాధ్యాయులు భిక్షపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై వ్యక్తిగత జీవితంపై ట్విట్టర్, సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సెక్రటరీ మండలి దయాకర్, కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేమూరి మహేష్, వెంకటేశ్వరరావు, సాలాది శంకర్, మణికంఠ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెవెన్ రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పాత సఫిల్‌గూడలోని 250 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేసింది. ఈ ప్రయత్నానికి ఉదారమైన స్పాన్సర్‌షిప్‌ను పారిశ్రామికవేత్త శ్రీనివాస్ దొంతి అందించారు. ఈ కార్యక్రమంలో సెవెన్ రేస్ ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు డాక్టర్ సారా, స్కూల్ ఉపాధ్యాయుడు చార్లెస్, నవీన్, చల్లా శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెవెన్ రేస్ ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు సారా తెలంగాణలో విద్యకు మద్దతుగా ఫౌండేషన్ చేస్తున్న కృషిని సగర్వంగా పంచుకున్నారు. 2016లో స్థాపించబడినప్పటి నుండి ఫౌండేషన్ మల్కాజిగిరిలోని బాలుర, బాలికల పాఠశాల, నిర్మల్ ప్రభుత్వ పాఠశాల, కాప్రా ప్రభుత్వ పాఠశాల, సాయి నగర్ పాఠశాలలను విజయవంతంగా దత్తత తీసుకుంది, వారి పరిధిని మరిన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలనే కోరికతో ముందుకు సాగుతోంది. ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విజయవంతంగా పూర్తి చేసిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలను ప్రోత్సహించడంలో ఫౌండేషన్ యొక్క నిబద్ధతను డాక్టర్ సారా నొక్కిచెప్పారు. వారి అంకితమైన బృందం ద్వారా, సెవెన్ రేస్ ఫౌండేషన్ ఇప్పటివరకు 80 మంది విద్యార్థులను దత్తత తీసుకుంది, రెండు సంవత్సరాల వరకు వారి ఉన్నత విద్యకు అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 40,000 బియ్యం, కిరాణా కిట్ల పంపిణీ, అలాగే నిరుపేద బాలికలు శానిటరీ ప్యాడ్‌లు, వికలాంగ కుటుంబాలకు కుట్టు మిషన్లను విరాళంగా అందించడం జరిగిందన్నారు. సానుకూల మార్పును సాధించే దిశగా సంస్థను ముందుకు నడిపిస్తున్నామని ఆమె అన్నారు.


రక్తదానం చేసిన యువకుడు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సాటి వారికి సహాయం చేయాలంటే డబ్బు అవసరం లేదు, చేయాలన్న గుణం ఉంటే చాలు అని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు తెలంగాణ వెంకటేశ్వరరావు నిరూపించారు. సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నాగరాజు అనే వృద్ధుడుకి బీ పాజిటివ్ రక్తం అవసరమని పేషంట్ కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ కోసం వెతుకుతున్న సమయంలో ఎలుగారి శ్రీనివాస్ పటేల్ వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయ కుడు తెలంగాణ వెంకటేశ్వరరావుకు విషయం చెప్పడంతో స్వయంగా వెంకటేశ్వరరావు రక్తనిధి కేంద్రానికి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. రక్త దానం చేసిన తెలంగాణ వెంకటేష్‌కు పేషంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పలో101 బ్లాక్ వద్ద ప్రధాన రోడ్డులో ఇటీవల వర్షానికి, వర్షపునీరు మోకాల్లోతు నిలిచి ఉండడంతో వాహనదారులకు, పాదచారులకు, స్కూల్ పిల్లలకు ఇబ్బందికరంగా మారింది. మున్సిపల్ అధికారులు సిబ్బంది ఎటువంటి చర్యలు చేపట్టకఎ వడం, చర్యలు తీసుకోవలసిన రిస్క్ టీం వారు సైతం రాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్ వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు తెలియజేస్తున్నారు.



నవతెలంగాణ-దుండిగల్

ఆలయ చైర్మెన్‌గా ధాత్రిక రాధాకృష్ణ నియామకం

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ దాక్షాయని రామలింగేశ్వర సమేత స్వామి దేవాలయ చైర్మెన్‌గా గురువారం ధాత్రిక రాధా కృష్ణను దేవాదాయ శాఖ అధికారి ఎం.వీరేశం ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ప్రాంగణములో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, కులస్థుల మధ్యన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారులు తనను ఆలయ ధర్మకర్తగా నియమించినందుకు, నియామకానికి సహకరించిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రణీత్, పూజారులు కార్తిక్, అయ్యప్ప స్వామి, మాజీ ఉప సర్పంచి నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచి దేవేందర్ రెడ్డి, దాత్రిక డి.శ్రీనివాస్ మూర్తి,ప్రసాద్, పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ, మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి గురువారం ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్సీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎ స్ చైర్మెన్లు, జీహెచ్ఎంసీ కార్పొరే టర్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దంటూ టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. దుండిగల్ గ్రామంలోని బస్ స్టాప్ సెంటర్ వద్ద నిరసనలు తెలిపి, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. రైతులకు మూడే గంటలు కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీ, ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి' అని రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. డౌన్ డౌన్ కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని, రేవంత్‌ను తమ పొలిమేరల్లోకి కూడా రానివ్వబోమని రైతన్నలు తెగేసి చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టకొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ పై రేవంత్ వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్‌ను ఈ ప్రాంతంలో అడుగుపెట్టనివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికే అన్నం పెట్టే రైతన్నలకు అన్యాయం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాల్టీలు డివిజన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే స్థాయికి వెళ్లిందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ దండగన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం కేపీహెచ్బీ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ ఫోరం మాల్ సర్కిల్లో రైతులకు మద్దతుగా నిలుస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు బాగుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అనేక నీటి ప్రాజెక్టులను నిర్మించి రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు సాయిబాబు చౌదరి ,రాజేష్, పాతూరి గోపి, జున్ను సాయి, నారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ : తెలంగాణలో రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిస్తున్నారని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. తెలంగాణ రైతులకు 3 గంటల కరెంటు ఇస్తే చాలు అని రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కేపిహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ వన్, గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావుతో పాటు నాయకులు పాల్గొని



దహనం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, దేవాది హరినాథ్, బండి సుధ, కల్యాణి, పవన్ కుమార్, దుగూరి ప్రకాష్, యాదుల్, భాస్కర్ రావు, జాన్ మోసెస్, దినేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : రైతే రాజుగా భావించిన సీఎం కెసిఆర్ ప్రభుత్వంలో అన్నదాతకు అండగా నిలుస్తున్నారని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అని వ్యాఖ్యానించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఆదేశానుసారం గురువారం మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో పర్వత్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రైతుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య కోఆర్డినేటర్ వీరారెడ్డి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, జాహేద్ షరీఫ్ బాబా, సంజీవరెడ్డి, దేవరింటి మస్తాన్ రెడ్డి, టీఆర్ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని దర్శించుకున్న ప్రభాకర్ గౌడ్



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల కేంద్రమమైన మూడుచింతలపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంటమహేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కంట మహేశ్వర స్వామి ఆలయానికి గ్రానైట్స్, గ్రామంలో ఉన్నటువంటి ఎల్లమ్మ ఆలయానికి దాదాపు నాలుగు లక్షల రూపాయలు, పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.2.00.000, ఇదమ్మ దేవాలయానికి రూ.1.50.000 విరాళంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పదవిలో ఉన్న లేకున్నా నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యలను తీరుస్తానని వారికి అండగా ఉంటానని మున్ముందు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామురవి, గ్రామ పెద్దలు బాల రాజేందర్ రెడ్డి, మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నీరజ్ గౌడ్, రాంపల్లి వెంకటేష్, రాంపల్లి కిరణ్, పాల్గొన్నారు.

టీం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేత

నవతెలంగాణ- మేడ్చల్



తీన్మార్ మల్లన్న టీం సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు. మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి జెడ్పీ హైస్కూల్, రావల్ కోల్ జెడ్పీ హైస్కూల్‌లోని 9,10వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సర్కార్ బడుల్లో విద్యార్థులకు ఇప్పటి వరకు నోట్ బుక్స్ పంపిణీ చేయలేదని తెలుసుకున్న తీన్మార్ మల్లన్న టీం విద్యార్థుల కోసం ఆలోచించి బుక్స్ పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు సుదర్శన్, మేడ్చల్ ఇంచార్జి నాగరాజు పటేల్, రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, మేడ్చల్ టీం సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మైండ్ స్పేస్ ద వెస్టిన్ హొటల్ లో "హెల్త్ టన్నెల్ సూపర్ ఆప్ (మొబైల్ ఆప్) స్మార్ట్ హెల్త్ కిఓస్క్ హెల్త్ ఏటీఎం "ను గురువారం ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమ ంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ కుర్మాచలం, సీఈఓ లవన్ కుమార్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ కేవీఆర్ కాలనీలో మమతా రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య బీహాబ్‌ను గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్ రెడ్డి , ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. న్యాయమైన సేవలతో ప్రజల మన్ననలు పొందాలని, తద్వారా వినియోగదారులతో వ్యాపారం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ చెర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ, జీహెచ్ ఎంసీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నిర్వాహకులు తదితరు లు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కింది బస్తిలో నిర్వహించిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలల్లో గురువారం మున్సిపల్ బీజేపీ నాయకులు దర్శించుకున్నారు. మున్సిపల్ ప్రజలందరూ సుఖా శాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకునట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి శ్రేయస్సును కాంక్షిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధిని సాధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,సుధాకర్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్,మున్సిపాల్టీ బీజేవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డి గూడ శిరిడీనగర్‌లో రూ.30లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శంకుస్థాన చేశారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్ కుమార్, ఏఈ రోహిత్ కుమార్, స్థానిక కాలనీవాసులు రిజ్వాన్ ఖాన్, పాల సత్తయ్య, స్వామిగౌడ్, చెన్నారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సత్తిరెడ్డి, మౌలాలి, వేణుగోపాల్ రాము యాదవ్, కుశాల్ ,సుకుమారి, గోవిందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, గిల్బర్ట్, పవన్ సుశీల్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన



నవతెలంగాణ-కాప్రా

24 గంటల విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు సైనిపురి కాలనీలో ఉన్న విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ దిష్టిబొమ్మను ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తుందని విమర్శిం చారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతు ందని తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ-జవహర్‌నగర్

మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని మున్సిపల్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ యాదవ్ అన్నారు. గురువారం టీఎన్జీవో భవన్ నాంపల్లిలో మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్‌కు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఉద్యోగుల సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. సమస్యలను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు వివరించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జగదీశ్వర్, ఎండీ సాబేర్ అలీ, సత్యనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, పర్వతాలు, శ్రీనివాస్ గౌడ్, వెంకట్, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారికి చీర సమర్పించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

లాల్‌దర్వాజలో ఆది, సోమవారం జరిగే బోనాలు జాతర సందర్భంగా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన పట్టు చీరను గురువారం ఆలయ అధికారులకు అందజేశారు. శుక్రవారం పూజరులు మహంకాళి అమ్మవారికి ఆ చీరను కట్టించనున్నారని కార్పొరేటర్ దీపిక పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఓల్డ్ మీర్‌పేట్ శాంతినగర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ బెయిన్ స్ట్రోక్‌తో మరణించాడు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి.. మృతుడి సోదరుడు క్రాంతికుమార్‌కు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జంపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాకేశ్, రాజు, శ్యాం, కుందన్, దయానంద్, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని శివసాయి నగర్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీహాలు భవన నిర్మాణానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్థికసాయం అంద జేశారు. గురువారం స్పీకర్‌ను మినిస్టర్స్ క్వాటర్స్‌లో కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డిని అభినంది ంచారు. కార్యక్ర మంలో చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, శివసాయి నగర్ కాలనీ, నర్సింహులు, షాబాద్ దామోదర్ రెడ్డి, కాసుల రమేశ్ రావు, కృష్ణ పండ, సరికొండ రమేశ్, పురుషోత్తం, ధర్మన్నగారి సత్యనారాయణ రెడ్డి, రామచంద్ర రెడ్డి, కొండగళ్లఅశోక్ పాల్గొన్నారు.

సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలి

- కీసర మండల వైద్యాధికారి సరిత



నవతెలంగాణ-కీసర

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కీసర మండల వైద్యధికారి డాక్టర్ సరిత అన్నారు. గురువారం కీసర మండల కేంద్రంలో మండల స్థాయిలో వివిధ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ఆకస్మాతుగా గుండెపోటుతో కుప్పకూలి స్పృహ కోల్పో యిన వ్యక్తులకు సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు అని వివరించారు. కార్యక్రమంలో అధికారులు, సూపర్వైజర్ సూర్యకాంత, ఏఎన్ఎం రాణీ పాల్గొన్నారు.

మొక్కలు నాటడమే కాదు..సంరక్షించాలి

- కార్పొరేటర్ సునిత శేఖర్ యాదవ్



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

మొక్కలను నాటుదాం.. వాటిని సంరక్షిద్దామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని సుధానగర్‌లో నిర్వహించిన హరితహా రంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఖాళీ స్థలంలో విరివిగా మొక్కలను నాటాలన్నారు. నాటిన ప్రతి ఒక్క మొక్కనూ సంరక్షించాలని సూచించారు. నేడు నాటిన మొక్క రేపటి వృక్షాలుగా మారి స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర వాతావరణానికి తోడ్పడుతుందన్నారు.

సీనియర్ పాత్రికేయుడు మూర్తికి సన్మానం



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

మల్కాజిగిరికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మూర్తిని గురువారం పలువురు జర్నలిస్ట్‌లు ఘనంగా సన్మానించారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్‌లోని ఆయన నివాసంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ తరుపున ఆయనతో పాటు ఆయన సతీమణిని పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి భగవద్గీతను బహుమతిగా అందజేశారు. మూడు దశాబ్దాలకుపైగా జర్నలిస్టుగా పని చేస్తూ నేటి తరం జర్నలిస్టులు అందరికీ 'ఈనాడు' మూర్తి ఆదర్శ ప్రాయంగా నిలిచారని పాత్రికేయులు కొనియాడారు.

బోనాల పండుగను పురస్కరించుకొని గోషామహల్ నియోజకవర్గంలోని ప్రధాన టెంపుల్ పలారం బండ్ల ఊరేగింపులో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జి నందకిషోర్ వ్యాస్ బిలాల్, పూజ వ్యాస్ బిలాల్ పలారంబండ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నవతెలంగాణ-బేగంపేట్



ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన

- విలీనం అయితే 33 వేల మంది ఉద్యోగుల భవిష్యత్ అంధకారం
- సమస్యలను పరిష్కరిస్తే విలీనంపై అభ్యంతరం లేదు : ఉద్యోగులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులు గురువారం విధులు బహిష్కరించి బోర్డు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ బోర్డ్‌ను జీహెచ్ఎంసీలో విలీన ప్రక్రియ కేంద్రం వేగవంతం చేస్తుండడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. విలీనంతో ఉద్యోగ భద్రత, ఉద్యోగంలో సీనియార్టి, పెన్షన్ పోతుందని ఉద్యోగులు అనుమానాలు వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ విలీనం జరిగితే 33వేల మంది ఉద్యోగుల భవిష్యత్ అంధకారంలో ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాకే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భద్రతపై చర్యలు తీసుకో వాలని అఖిలభారత కంటో న్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షు డు మహేందర్ కార్యదర్శి పరశురాం ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఇంజనీర్లు, అకౌంటెంట్లు నిరసనలో పాల్గొన్నా రు. సీఈవో ఉద్యోగుల భద్రతపై క్లారిటీ ఇవ్వాలని, తమ డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఈ వో మధుకర్‌నాయక్ స్పందిస్తూ ఉద్యోగుల డిమాండ్లను కేంద్రం దృష్టికి తెలియజేస్తామని తెలిపారు. బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ కేంద్ర ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలను తెలియజే స్తామని హామీఇచ్చారు. ఏబిటీ యూసీ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ విలీనం వల్ల ఉద్యోగులకు భారీ దెబ్బ ఉంటుందని చెప్పారు. తమ సమస్యలను పరిష్కరిస్తే విలీనం చేయడానికి అభ్యతరం లేదని ఉద్యోగులు పేర్కొన్నారు. అనంతరం మహేందర్, పరుశురాం ఆధ్వర్యంలో ఉద్యోగులు బోర్డు ప్ల కార్డుతో కార్యాలయం ఎదుట నిరసన చేశారు.

ప్రతిభకు పట్టం

- 11ఏండ్ల సర్వీస్‌లో అత్యుత్తమ సేవలు
- కరడుగట్టిన నేరస్తుల ఆటకట్టు, ఛాలెంజింగ్ కేసుల చేధింపుల్లో చాకచక్యం
- ఐదేండ్ల క్రితం సీఎం శౌర్య పతకం, జూన్ 2న సేవా పతకం
- యువ ఎస్ఐలకు స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-హయత్‌నగర్

భావిభారత పౌరులుగా ఎదగాల్సిన నేటి యువత, విద్యార్థులు దురాశతో తప్పుడు మార్గంలో వెళ్తున్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి చెడు మార్గంలో పయనిస్తున్నారు. తమ తెలివితేటలకు పదును పెట్టి ఆర్థికంగా ఎదగాల్సిన యువత చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. నేరస్తులుగా మారి జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారు.

అయితే మత్తుపదార్థాలను అక్రమంగా రవాణా చేస్తూ యువత విద్యార్థులను వక్రమార్గంలోకి నడిపిస్తున్న నిందితులను కఠినంగా శిక్షించి యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా కట్టడి చేయడమే తన ధ్యేయంగా పెట్టుకొని అందులో సఫలీకతులు అవుతున్నారు రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఎల్బీనగర్ ఎస్.ఓ.టీ. డీఎస్ఐ టి.అవినాష్ బాబు.

ప్రజలకు సేవచేయాలనే సంకల్పం

అవినాష్ బాబు స్వస్థలం నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి. ఆయన తండ్రి విశ్రాంత ఎస్ఐ మ్యాథ్యూస్. పోలీసు శాఖలో నిజాయితీగా పనిచేసి నిజాయితీకి మారు పేరుగా నిలిచిన తన తండ్రి బాటలో పయనించి ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో 2012 సంవత్సరంలో ఎస్ఐగా ఎంపికయ్యారు. 2014లో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధుల్లో చేరారు. లా అండ్ ఆర్డర్ విభాగంలోనే కాకుండా నేర నివారణ విభాగంలోనూ ఆయన మంచి ప్రతిభ కనబర్చారు.

అక్రమార్కులపై ఉక్కుపాదం

చట్టవిరుద్ధమైన అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో ఎస్‌వోటీ పోలీసుల పాత్ర కీలకమైంది. అవినాష్ బాబు రాచకొండ కమిషనరేట్ ఎస్.ఓ.టి.లో విధులు నిర్వర్తించిన నాలుగు సంవత్సరాల వ్యవధిలో చింతూరు మోతిగూడెం సీలేరు డొంకరాయి చాటుపాడవ దార్లిపుట్ వంటి ఏజెన్సీ ఏరియాలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీవ్ర కృషి చేశారు. ఒడిస్సా చత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లో సొంత సమాచారంతో డ్రగ్స్, గంజాయి సరఫరా చేస్తున్న స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపారు. దాదాపు 50 మంది స్మగ్లర్లను పట్టుకొని వారినుంచి 4000 కిలోల గంజాయి, కొకైన్, హెరాయిన్, హష్ ఆయిల్ భారీ మొత్తంలో స్వాధీనం చేసుకుని అవినాష్ బాబు తన సత్తా చాటుకున్నారు.

కరడుగట్టిన నేరస్తుల వెన్నులో వణుకు

ఎల్‌బీనగర్‌లో డి.ఎస్.ఐగా విధులు నిర్వర్తించిన సమయంలో అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠాలు, ఇరానీ గ్యాంగులు, చైన్ స్నాచర్లు, అటెన్షన్ డైవర్షన్ గ్యాంగులు, ఇంటర్ స్టేట్ బస్ రాబరి నేరస్తులు, హౌస్ బ్రేకింగ్ నేరస్తులు చీటింగ్ కేసులు సెల్ ఫోన్ బైక్స్ చోరీలకు పాల్పడిన నేరస్తులను చాకచక్యంగా పట్టుకొని చట్టానికి అప్పగించడంలో ఆయన సఫలీకతులయ్యారు. అక్రమ రవాణాపై తనదైన శైలిలో ఉక్కుపాదం మోపుతూ ఉన్నతాధికారుల మన్ననలు అందుకుంటున్నారు.

అధికారుల ప్రొత్సాహం మరువలేనిది

యువత మత్తుపదార్థాల వైపు వెళ్లకుండా కట్టడి చేయడంలో కొంత వరకు సఫలీకతం కావడం జరిగిందని యువ పోలీసు ఆఫీసర్లను ప్రొత్సహించడం వారికి అన్ని విధాలుగా సహకరిస్తూ వారిని ముందుకు నడిపించడంలో ఉన్నతాధికారుల సహకారం మరువలేనిదని అవినాష్ బాబు అన్నారు. గంజాయి, హెరాయిన్ హష్ ఆయిల్ వంటి అక్రమంగా తరలిస్తున్న ముఠాలపై దాడులు జరిపి చాకచక్యంగా వ్యవహరించి భారీ మొత్తంలో స్వాధీనప రచుకొని కొత్త రికార్డులు సష్టించిన ఘనత అవినాష్ బాబుకే దక్కుతుంది. నిజాయితీగా పని చేస్తే ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుం దనడానికి టీ. అవినాష్ బాబు ఒక ఉదాహరణ. డి.ఎస్.ఐ హోదా లో ఐదేండ్ల క్రితం ముఖ్యమంత్రి శౌర్య పతకం, జూన్ 2న సేవా పతకం అందుకోవడం తన జీవితంలో మరచిపోలేని తీపి జ్ఞాప కంగా మిగులుతుందన్నారు. ఈ పతకం ఎందరో యువ ఎస్ఐలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఒక్క కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

The Petitioner has filed IA No 1243 of 2022 under Section 5 of Limitation Act to condone the delay of (1019) days delay in filing IA No 1244 of 2022 under Order XXII Rule 9 CPC to set aside the abatement and IA No 1245 of 2022 to bring you both as legal heirs of late T Singa Rao deceased Respondent No 3 as Respondent No 4 & 5 in the said IAs in OS No 264 of 2022 on the file of II Additional District Judge, Ranga Reddy District at L B Nagar. The Hon'ble Court directed to issue notice to you both in all the IAs and posted the matter to 28.07.2023 for your appearance & counter, if any. You are all required to attend the Hon'ble Court on 28.07.2023 on 10: 30 A.M, either in person or through your counsel, failing which the matter will be decided ex-parte in your absence.

//BY ORDERS OF THE COURT//
Sd/- xx
M/s Y SATYA KUMAR
RP SUNDEEP
ADVOCATES
SRI GAYATHRI MILAYAM
11-10-13, PCR Enclave, Rampally
Ghatkesar Sub-Post – 501302
Medchal-Malkajgiri District,Telangana.
Mobile No. 9966078748

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-V ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT MALKAJGIRI MEDCHAL DISTRICT UPPAL AT : L.B.NAGAR.
I.A.No.2015 of 2019 IN O.S.No. 1070 of 2022

Between:
1. I.Murali Manohar Rao, S/o. L.Krishna Rao aged about 59 years, Occ: Private R/o.1-7-145/13, Srinivasa Nagar Colony, Musheerabad, Hyderabad - 500 020. Telangana State. ....Petitioner/Plaintiff
AND
1) Bathula Narayana, S/o.Rajamallu age about 79 years, Occ: Agriculture R/o. Ankushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District.
2) Bathula Maheswar S/o. Shankaraiah, aged about 67 years, Occ: Agriculture, R/o.Ankushapur Village, Ghatkesar Mdl,Ranga Reddy District.
3) Bathula Naveen Kumar S/o. B.Ramchandraiah aged about 25 years, Occ: Business R/o.Ankushapur Village, Ghatkesar Mandal,R.R District.
4) Aurora Educational Society, Rep.By Its Chariman N.Raja Babu,S/o. N. Seethaiah, aged about 56 years,C/o 1-8-168/2/1,Chikkadpally,Hyd-500 020.
...Respondents/Defendants

Whereas the above named Petitioner/Plaintiff instituted the above I.A.2015 of 2019 in the above suit against the Respondents/Defendants R1 to R4 for Perpetual Injunction Under Sec 26, Order VII Rule 1 of CPC before the Hon'ble 1st Additional Junior Civil Judge-cum- V Additional Metropolitan Magistrate- at Malkajgiri Medchal District - Uppal At L.B.Nagar, but in spite sending notices by registered post as well as by Nazarat Respondents/Defendants R1 to R3 are failed to appear before the Hon'ble Court to answer the claim of the Petitioner/Plaintiff. Hence with the permission of Hon'ble Court we are issuing this public notice. Hence, You are hereby directed to appear before the court on 21-07-2023 at 10.30 a.m. personally to answer the claim of the petitioner/Plaintiff, failing which the case will be heard and decided in your absence in accordance with law.

//By order of the Court//
Vasa Madhu Sudhan- Advocate
H.No.1-7-145/13, Srinivasa Colony, Musheerabad, Hyderabad- 20, Cell: 9010444367

కావాలనే ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు

నవతెలంగాణ-అంబర్‌పేట



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అవగాహన లేక ప్రభుత్వ ప్రతిపాదనలు పట్టిం చుకోకుండా కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని అంబర్‌పేట బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి హెూదాలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆయ న చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అన్నారు. ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి డిజైన్ మారుస్తూ కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం అధికారులు పంపిం చారని, అది కేంద్ర ప్రభుత్వం వద్దనే ఈ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రేవి యార్డ్ కోసం తొలగించకుండా మార్పులు చేర్పులను అంగీకరించి ప్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, విజితా రెడ్డి పాల్గొన్నారు.

బీసీ ప్రతినిధులతో "బీసీల రాజకీయ ప్లీనరిని"నిర్వహిస్తాం

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్

నవ తెలంగాణ-ఓయు



బీసీలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా ఈ నెల 15న హైదరాబాదులో ప్లీనరీలో బీసీ విద్యార్థుల సమస్యల పైన చర్చిస్తాం అదేవిధంగా బీసీల రాజకీయ పాలసీని ప్రకటిస్తాం అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ అన్నారు. ఓయూలో గురువారం బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు రాజకీయంగా అనుసరించవలసిన విధానంపై చర్చించి, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటించడానికి జూలై 15వ తేదీన హైదరాబాదులోని ఎల్బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో పదివేల మంది బీసీ ప్రతినిధులతో "బీసీల రాజకీయ ప్లీనరిని" నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని, గురుకులాలకు అద్దె భవనాలలో అరకొర వసతులతో నిర్వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీసులు నిర్మిస్తున్నారని, కానీ పేద, మధ్యతరగతి విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టలు, గురుకులాలకు మాత్రం సొంత భవనాలు నిర్మించడం లేదన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ సంక్షేమ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్వహించాలని, పెం డింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెం ట్‌లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి సదా వారి సాయి తేజ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్,ఓయూ బీసీ విద్యార్థి నాయకులు నరేష్, సురేష్, రవి, సందీప్, వెంకట్, నవ్య విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

గురువారం పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని గవర్నమెంట్ హైస్కూల్ ఎన్‌బీటీ నగర్ (బంజారాహిల్స్) బంజారాహిల్స్ డివిజన్‌లో కార్పొరేటర్ (చైర్మన్ పిజెఆర్ ఫౌండేషన్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి పాల్గొన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు,ఖైరతాబాద్ నియోజక వర్గంలోని పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన వ్యక్తి అరెస్టు..రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నటరాజ్ నగర్‌లో నివసిస్తున్న మీరాజ్ అహ్మద్ (34) జూన్ 27వ తేదీన తన భార్యను మటన్ కొట్టే కతితో తలపై మోది ఇంట్లో హత్య చేసిన ఘటన ఇటీవలే చోటు చేసుకుంది. బోరబండ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మీరాజ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బలరాంపూర్‌కు చెందినవాడని, హైదరాబాద్‌లో ఎర్రగడ్డ నటరాజ్‌నగర్‌లో నివసముంటున్నాడని, గత కొంతకాలంగా ఫాతిమా (30) సంవత్సరాలు, ఆమె భర్త మేరాజ్, ముగ్గురు పిల్లలతో కలి సి నివాసం ఉంటుంది. ఈమెకు గత కొన్ని సంవత్సరాల నుంచి భర్తతో వేధింపులు ఉన్నాయన్నారు. మేరాజ్ తల్లి దండ్రులకు రూ.3000 వారికి ఇవ్వాలని భార్యతో చె ప్పాడు. ఈ విషయంలో 26న భార్యాభర్తల మధ్య రాత్రి వాగ్వాదం జరిగింది. అదే విధంగా మేరాజ్‌కు గత కొంతకాలంగా భార్య ఫాతిమా ప్రవర్తన పైన అనుమానం ఉంది. అదే రోజు మటన్ కత్తితో అర్ధ రాత్రి సమయంలో పిల్లలు ఇంట్లో పడుకున్న పుడు భార్యను ఆ కత్తితో తల పైన విచక్షణారహితంగా కొట్టి చంచినట్లు తెలిపారు. ఈ విషయంపై ఫాతిమా అక్క ఫిర్యాదు మేరకు మర్డర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం భర్తను ఆరెస్టు చేసి తన భార్యను చంపటానికి వాడిన కత్తిని సీజ్ చేసి, అతనిని రిమాండ్ చేసి చంచల్ గూడజైలుకు తరలించినట్లు తెలిపారు. బోరబండ సీఐ, కామల్ల రవికుమార్, ఎస్సైలు సర్దార్ జమాల్, మనోజ్ కుమార్, కానిస్టేబుళ్ల లను పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ అభినందించారు.

రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ - సుల్తాన్ బజార్



రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్టు నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీసులు తెలిపారు. 12వ తేదీన ఆఫీస్ ఫెట్ చంద్ర నగర్ రైల్వే స్టేషన్ మధ్య కేఎం నెంబర్ 164/7-5 ఆఫ్‌లైన్‌లో రైలు నెంబర్.2794 రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ఢీకొని ఒక గుర్తు తెలియని వ్యక్తి తలకు గాయాలతో అక్కడికక్కడే మృతిచెందినట్లు సహజ ప్రకాష్ తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. మృతుడి ఎడమ చేతి పుట్టుమచ్చ. మృతుడి వయసు 50 నుండి 55 సంవత్సరాలు ఉన్నట్టు తెలిపారు. నీలిరంగు చొక్కా ధరించి ఉన్నట్టు చెప్పారు. మృతదేహానికి స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించినట్లు తెలిపారు.

డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం

నవ తెలంగాణ-ఓయు



ఆషాడ బోనాలు పురస్కరించుకొని సికింద్రాబాద్ పరిధి, చిలకలగూడలోని కట్ట మైసమ్మ పోచమ్మ దేవాలయ బోనాల్ జాతర మహెూత్సవం ఘనంగా నిర్వహించాలని సీతాఫల్మండి కార్పొరేటర్ కుమారి సామల హేమ అన్నారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధనిక, పేద అసమానతలు రూపుమాపాలి



నవతెలంగాణ-ఓయూ :

దేశంలో వందేళ్లకు పైగా కొనసాగుతున్న ఉమ్మడి నేర శిక్షా స్మృతితో అగ్రవర్ణాలకు ఒక న్యాయం అణచివేయబడిన వర్గాలకు ఒక న్యాయం జరుగుతుండగా ఉమ్మడి పౌర స్మృతి అమలు కారణంగా ఈ వర్గాలకు ఒరిగేదేమిటని సదరన్ పొలిటికల్ అకాడమీ అధ్యక్షులు ప్రొ. గాలి వినోద్ కుమార్ ప్రశ్నించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కులం ,వర్ణం తెగలు వర్గం అంతం కాకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉమ్మడి పౌర స్మృతి పేరుతో మెజారిటీ మైనార్టీ మత వర్గాల మధ్య చిచ్చు రేపడం బిజెపి ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఈ దేశంలో అసమానతలకు పునాదైన కులం, వర్ణం, వర్గం,ధనిక పేద అసమానతలు రూపుమాపాలి. అప్పుడే ఉమ్మడి పౌరస్మృతి అమలు చేయడం ద్వారా సమతా భారత నిర్మాణం జరుగుతుందని ఆ దిశగా బీజేపీ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.



ఆషాడ మాసం బోనాల సందర్భంగా ఉప్పుగూడ మహాకాళి దేవాలయంలో శాకంబరి అవతారంలో గురువారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖులు భక్తులు దర్శించుకున్నారు ఆలయ కమిటీ అధ్యక్షుడు జనగామ మధుసూదన్ గౌడ్ అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవ త్సరం కూడా అమ్మ వారికి రోజు ఒక విశిష్టమైన పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. అమ్మవారికి ఈరోజు శాకంబరి అవ తారం. తర్వాత సంస్వతి మాత అవతారం. శుక్రవారం లక్ష్మీదేవి అవతారం .శనివారం గాజులతో విశిష్టమైన అలంకారం ఆదివారం మహాశక్తి అవతారం ఈ విధంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

కార్యదర్శిగా బియ్యాన్ని ఎన్నిక

నవ తెలంగాణ-ఓయు



గౌహతి (అస్సాం)లో జరుగుతున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ (ఏఐయుఇసీ) నేషనల్ ఎక్స్‌క్యూటివ్ కమిటీ (ఎన్ఇసీ)లో ఆల్ ఇండియా కార్యదర్శిగా బియ్యాన్ని జ్ఞానేశ్వర్ నియమితులైన్నారు. సౌత్ జోనల్ బాధ్యతలు స్వీకరించి సభను ఉద్దేశించి టీయుఎన్‌టీఈఎ అధ్యక్షులు బియ్యానీ జ్ఞానేశ్వర్ ప్రసంగించారు.

టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం

నవతెలంగాణ- సిటీబ్యూరో



తెలంగాణనాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఐటీఐ కాంట్రాక్టు ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులను ఘన సన్మానించారు. ఇటీవల రెగ్యూలరైజ్ అయిన ఐటీఐ కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద ఎత్తున తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు ఎం. రాజేందర్ నీ , ప్రధాన కార్య దర్శి ఎం. జగదీశ్‌ని కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం. రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉద్యోగులను జాగ్రత్తగా చూస్తున్నారని, తెలంగాణ ఉద్యమ కాలంలో ఇచ్చిన మాట మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను దశలవారీగా రెగ్యూలరైజ్ చేస్తున్నారని, ఈ సందర్భంగా ఐటీఐ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులకు సహకరించిన కేంద్ర సంఘానికి, ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సభ్యులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఉమా, గౌస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, ఐ టి ఐ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం క్షేమంగా ఉండాలని మొక్కులు

-తొట్టెల ఊరేగింపు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గౌలిగూడ చేమాన్ వద్ద అమ్మవారి తొట్టెల ఊరేగింపు లో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికీ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు, రైతులు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంట అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో యువత రాణించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 60 స్థానాల్లో ప్రజా ఏక్తా పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ముదిరాజ్ అనిల్ ముదిరాజ్ నర్సింగ్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



ఘనంగా నిషికాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంతోషనగర్

చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ పరిధిలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈ. నిషికాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం సీనియర్ నాయకులు నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ బోనాలు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, రాజిరెడ్డి, గౌతమ్ రెడ్డి, చేగోని సురేష్, సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి, డివిజన్ మహిళ అధ్యక్షురాలు రోజారెడ్డి, వసంత, రజిని, సరోజ, సత్య ప్రకాష్, కార్యకర్తలు, సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- నాగార్జున విద్యా సంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి,

నవతెలంగాణ - మీర్ పేట్

విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని నాగార్జున విద్యా సంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం మీర్ పేట్‌లోని నాగార్జున మాంటెస్సరీ ఐఐటి ఒలింపేట్ స్కూల్లో విద్యార్థి సంఘం కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి సమాజం పట్ల ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడం కోసం తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు వ్యక్తిగత క్రమశిక్షణ వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి సంఘ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రమాణ స్వీకారం చేయించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి మహేష్, ఇన్చార్జులు దుర్గా, ప్రశాంతి, రాధిక మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్ల దొంగల ముఠా అరెస్ట్

- 16 కార్లు, ఒక సెల్ ఫోను స్వాధీనం
- మరో నిందితుడు పరారీ
- వివరాలు వెల్లడించిన డీసీపీ శ్రీనివాస రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఓనర్ల వద్ద నుండి కార్లు రెంటుకు తీసుకొని కొన్ని నెలలు నడిపి అందులోని స్పేర్ పార్ట్స్ తీసేసి సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి యధేచ్ఛగా తిరుగుతున్న కార్ల దొంగల ముఠా గుట్టును బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, సనత్ నగర్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్త దాడులు నిర్వహించి రట్టు చేశారు. ఈ మేరకు గురువారం షాపూర్‌నగర్‌లోని బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ గంగారాం తో కలిసి వివరాలు వెల్లడించారు. నగరంలోని సంజీవరెడ్డి నగర్, బికే గుడా ప్రాంతానికి చెందిన నర్సగోని ప్రవీణ్ గౌడ్, గాజులరామారం సమీపంలోని కైసర్ నగర్ కు చెందిన మహమ్మద్ ఓమర్, గాజులరామారం ప్రాంతానికి చెందిన అహ్మద్ అలీ.లు ఈజీ మని సంపాదించాలనే దురుద్దేశంతో గత కొన్నేళ్ళుగా పక్కా ప్లాన్ వేసుకొని అమాయకులైన సెల్ఫ్ డ్రైవ్ కారు ఓనర్లను బురిడీ కొట్టిస్తూ రెంట్ ఇస్తామని మాటిగేజ్ చేయిస్తామని నమ్మబలుకుతూ ఓనర్ల వద్ద నుండి కార్లను తీసుకొని ఉడాయిస్తున్నారు. గత





కొన్నేండ్లుగా నిందితులు సనత్ నగర్ ,బాచుపల్లి, జగద్గిరిగుట్ట, సంజీవరెడ్డి నగర్, వనస్థలిపురం, లోని పలు ప్రాంతాల్లో ఈ తంతు నడిపిస్తున్నారు. వీరిపై ఆయా పోలీస్ స్టేషన్‌లలో కూడా పలు కేసులు ఉన్నాయని పోలీసులు వివరించారు . పలువురు ఓనర్ల ఫిర్యాదు మేరకు బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పెద్ద రాకెట్ ను చేధించారు. ప్రధాన నిందితులైన ప్రవీణ్ గౌడ్, మొహమ్మద్ ఓమర్ లను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టారు. వారు చేసిన నేరాలను ఒప్పుకున్నారు. నిందితుల నుండి 16 విలువైన కార్లు (వీటి విలువ సుమారు కోటి పది లక్షలకు) పైగా ఉంటుందని వీటితోపాటు ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు అహ్మద్ అలీ పరారీలో ఉన్నాడని అదుపులోకి తీసుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, సనత్ నగర్ లా అండ్ ఆర్డర్ పోలీసులు, వ్యవహరించిన పనితీరును డీసీపీ అభినందించారు. ఈ విషయాన్ని సైబరాబాద్ సీపీ దృష్టికి తీసుకెళ్తామని రివార్డు వచ్చే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ పార్కులో మహిళా నిర్మాతకు వేధింపులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

కేబీఆర్ పార్కులో ఓ మహిళా నిర్మాతను గుర్తు తెలియని వ్యక్తి వేధించాడనీ ఫిర్యాదు ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల్లోకెళ్తే.. జులై 9న ఓ మహిళా సినీ నిర్మాత కేబీఆర్ పార్కులో వాకింగ్ చేస్తుం డగా ఓ వ్యక్తి ఆమె ముందుకు వచ్చి వింతగా ప్రవర్తించడమే, అసభ్యకరంగా హావభావాలు ప్రదర్శిస్తు ఫొటో తీయడానికి యత్నించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆమె అతన్ని దాటుకుని వెళ్లింది. గంట వ్యవధిలో ఆ వ్యక్తి మహిళా నిర్మాతను మూడు సార్లు వేధించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి కారు నంబర్ ఆధారంగా పోలీసులు, సీసీ కెమెరాల్లో పరిశీలిస్తున్నారు. ఈ ఘటన జరిగినప్పుడు పార్కులో ఎవరైనా ఉన్నారా.. లేరా తెలియరాలేదు. కేబీఆర్ పార్కులో మహిళలు వేధిం పులు గురి కావడం ఇదేం కొత్త కాదని, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. 2022లో ఏప్రిల్ లో ఉదయం నడకకు వచ్చిన ఓ మహిళ లైంగిక వేధింపులకు గురయింది. 2021 నవంబర్ లో నటి షాలు చౌరసియా కేబీఆర్ పార్కులో సాయంత్రం నడకకు వెళ్లింది. ఆమెపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి డబ్బులు, బంగారం దొచుకెళ్లారు. తాజాగా కేబీఆర్ పార్కులో వేధింపులకు గురైన సినీ మహిళా నిర్మాత కేసును సీరియస్ తీసుకున్న పోలీసులు నిందితుడి కోసం వేట కొనసాగిస్తున్నట్లు సమచారం.

బోనాల పండుగకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

- కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు ఇబ్బంది లేకుండా బోనాల పండుగ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారంబోనాల పండుగ సందర్భంగా అంబర్ పేట కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని ఆలయాలకు ప్రభుత్వం తరపున విద్యుత్ దీపాల అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ న్యూపటే ల్‌నగర్‌లోని బుజిలి మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద విద్యుత్ దీపాలు అలంకరిస్తున్న సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వం తరవున



రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆలయాలకు మౌలిక సదుపాయాల కోసం చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, లవంగు ఆంజనేయులు, సింగ జోగి శ్రీనివాస్, ధరం,కాంత్,హరి, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

టిపిసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు 3గంటల విద్యుత్ చాలని చెప్పటాన్ని నిరసిస్తూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో రైతు వ్యతిరేకిగా కాంగ్రెస్ మారిపోయిందన్నారు.బీజేపీ ఒక వైపు బావుల దగ్గర మోటార్లకు మీటర్లు అంటుందని,రైతు వ్యతిరేక చట్టాలు తేవాటానికి ప్రయత్నించిందని,కాంగ్రెస్24 గంటల ఉచిత విద్యుత్ వద్దంటూ రైతు వ్యతిరేకులుగా రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయన్నాయని మండి పడ్డారు.



కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్ అర్జున్,పి.శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి,చుక్క శివకుమార్, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నార్సింహ్మ రెడ్డి,నాయకులు పి.ఆనంద్ రెడ్డి, జంగా రెడ్డి,రమేష్ ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"ఇన్ స్పైర్-2023" సివిల్ సర్వీసెస్ విజేతలతో విద్యార్థుల ముఖాముఖి

నవతెలంగాణ-ఓయూ

కుటుంబ నేపథ్యం ఏదైనా పట్టుదల, వ్యూహం ఉంటే సివిల్ సర్వీసెస్ సాధించటం సాధ్యమేనని నిరూపించిన 2023 సివిల్ సర్వీసెస్ విజేతలతో ఓయూ ముఖాముఖి "ఇన్ స్పైర్ 2023" పేరుతో ఈ నెల 20న ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించను న్నా రు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ముఖ్య అతిథిగా ఓయూ వీసీ ప్రొ. రవిందర్ హాజరు కానున్నారు. బీసీ స్టడీ సర్కిల్ డైరె క్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ ప్రొ. సి. గణేష్ పాల్గొ ంటారు. రాష్ట్ర సంక్షేమ రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, ఉస్మానియా సివిల్ సర్వీసెస్ అకాడమి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. సివిల్స్ సాధించే క్రమంలో ఎదురైన అనుభవాలను ఈ సందర్భంగా ఉస్మానియా విద్యార్థులతో పంచుకుంటారని, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నవారితో పాటు ఉస్మానియాతో పాటు ఆసక్తి ఉన్న ఇతర విద్యా ర్థులంతా వినియో గించుకోవాలని కోరారు.



8వ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-హాయత్ నగర్

సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 8వ రోజుకు చేరిన సందర్భంగా హాయత్ నగర్‌లో కండ్లకు గంతులు కట్టుకొని నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహులు మాట్లాడుతూ కార్మికుల సమ్మె చేస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం దిగి రావడం లేదని, ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఉధృతమైన పోరాటం చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందితో అనేక బహుమతులు తీసుకుంటున్న అధికారులకు ,ఈ సమ్మెతో గ్రామాలను కూడా చెత్తాచెదారంతో దుర్గంధ వాసనాతో తయారు అవుతాయని, అందుకే ప్రభుత్వం దిగివచ్చి కార్మిక నాయకులతో చర్చ జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, సీఐటీయూ నాయకులు కనకయ్య, బురుగుల ప్రభాకర్ గుండె శివకుమార్, మహేష్ నాగేంద్ర, కార్మికులు లింగం మహంకాళి అంజయ్య మల్లయ్య వెంకటమ్మ లక్ష్మమ్మ కవిత యాదమ్మ శోబమ్మ బాలయ్య పాల్గొన్నారు.



ఖాద్రీ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ లోని కాలనీ ల సమస్యలను దశల వారీగా పరిష్కరించి డివిజన్ అభివృద్ధికి కృషి చేసేలా నిర్దిష్ట ప్రణాళిక రూపొందించే లా చర్యలు చేపడతామని స్థానిక కార్పొరేటర్ బానోత సుజాతా నాయక్ అన్నారు. గురువారం కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పర్యటించి సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్, సి.సి రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలని కార్పొరేటర్‌ను వారు కోరారు. సమస్యల పట్ల వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సహకారం తో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని వారు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను లబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలని వారికి అవగాహన కల్పించామని సుజాతా నాయక్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సన్నద్ధం అవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జమీర్ సయ్యద్ అబ్బాస్, ఖయ్యూం, నిజాం ,రషీద్ ,జాఫ్రీ లతో పాటు బి.ఆర్.ఎస్ నాయకులు మమత మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్ నందనవనం వాంబె కాలనీ కి చెందిన నూకల యాదగిరి (39) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పి.నరేష్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాన్ని అందజేశాడు.
నవతెలంగాణ - హస్తినాపురం

ఉగ్ర యమునా

విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

= పలు ప్రాంతాలు నీటి మునక ..జలమయమైన రోడ్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



యమునా నది ఉగ్రరూపం దాల్చింది. నదీ పరీవాహక ప్రాంతం ప్రమాద స్థాయిని మించింది. గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు యమునా నీటి మట్టం ఎన్నడూ లేని విధంగా 208.82 మీటర్లకు చేరి ప్రమాదకర స్థాయిని దాటింది. దీనివల్ల నీటి మట్టం పెరిగిపోవడంతో ఢిల్లీలోని వీధులు, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. సీఎం కేజ్రీవాల్ నివాసం కూడా వరద తాకిడికి గురైంది. ఎర్రకోటను వరద నీరు ముంచెత్తింది. యమునా ఉగ్రరూపంతో ఢిల్లీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఔటర్ రింగు రోడ్డులోని కొన్ని ప్రాంతాలతోపాటు పలు రహదారులపై నీళ్లు వచ్చి చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనాలను తరలించడంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. వరద వల్ల నగరంలోని మెట్రోపై కూడా ప్రభావం పడింది. యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్ వద్ద రోడ్డులో వరద నీరు వచ్చి చేరడంతో ఈ స్టేషన్ తోపాటుగా బ్లూలైన్ మూసివేశారు. వరద తాకిడితో ఢిల్లీలోని ప్రాంతాలలో రోడ్లను మూసివేశారు. మరోవైపు కొన్నిచోట్ల ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 144 సెక్షన్ అమలవుతోంది. దీంతో అప్రమత్తమైన ఎన్డీఆర్ఎఫ్ 12 బృందాలను రంగంలోకి దింపింది. సహాయ చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల్లోని 20 వేలకు పైగా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. మరో కొన్ని గంటల్లో వరద ఉధృతి క్రమంగా తగ్గే అవకాశముందని సీడబ్ల్యూసీ అంచనా వేస్తోంది. ఇప్పటికే ఢిల్లీ నగరంలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.

నదులను తలపిస్తున్న రహదారులు...

ఢిల్లీ రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. సాధారణ జనజీవనం స్తంభించిపోయింది. ఇండ్లు, ఆస్పత్రులు, శ్మశానవాటికలు, షెల్టర్ హోమ్ లలోకి కూడా నీరు ప్రవహించింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఢిల్లీ సచివాలయంలోని ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన క్యాబినెట్ సహచరుల కార్యాలయాలు నీట మునిగాయి. రాజ్‌ఘాట్ నుంచి సచివాలయం వరకు ఉన్న రోడ్డు కూడా మునిగింది. ఇండియా గేట్ పరిసరాల్లోకి వరద నీరు చేరడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకలాపాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే కాశ్మీరీ గేట్, ఐటీఓ, మజ్ను కటిలా, లోహపూల్, మయూర్ విహార్, సరితా విహార్, సివిల్ లైన్స్ తోపాటుగా సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇల్లు కూడా వరద ప్రభావానికి గురైంది. ఎర్రకోట వెనుక ప్రాంతం వరదలకు గురైంది. ఇదే ప్రాంతలోనే ఉన్నటువంటి నిగంబోధ్ స్మశాన వాటికలో నీరు చేరడంతో దహన సంస్కారాలను నిలిపివేశారు. ఇప్పటికే దాదాపు 20 వేల మంది లోతట్టు ప్రాంత ప్రజలను ఢిల్లీ ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఇదిలాఉండగా యమునా నది ప్రవాహానంలో నగరంలోని వీధుల్లోకి రాకుండా ఉండేందుకు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా యుమునా నది ఘాట్ వద్ద నిలువ ఉంచిన ఇసుక, మట్టిని వేలాది బస్తాల్లో నింపి నీటి ఉధృతిని అడ్డుకునేందుకు వాటిని తరలిస్తున్నారు.



వరద నీటితోనే ముప్పు..

ఢిల్లీలో వర్షాలు కురువనప్పటికీ ఎగున వదిలిన నీటితోనే యుమునా రికార్డు స్థాయిని దాటి ప్రవహిస్తోంది. నీటి మట్టం గురువారం గత కాలపు రికార్డులను అధిగమించి, ప్రమాద స్థాయిని దాటి 208.48 మీటర్లకు పెరిగింది. 45 ఏళ్ల క్రితం 207.49 మీటర్ల నీటి మట్టం నమోదైంది. యమునా నదిపై రెండు ప్రధాన బ్యారేజీలు ఉన్నాయి.. ఒకటి డెహ్రాడూన్లోని దప్పత్తర్లో, మరొకటి హిమాచల్ లో హత్నికుండ్ బ్యారేజ్. అయితే ఈ వరదలకు కారణం యమునా నదిపై ఎలాంటి భారీ ప్రాజెక్టులు లేవు. దీంతో వర్షాకాలం వచ్చిన వరద నీటిని కిందకి విడిచిపెట్టడంతో ఢిల్లీకి వరద పోటెత్తుతుంది. ఇదే ఇప్పుడు ఢిల్లీకి ముప్పు తెచ్చి పెడుతుంది.

గత మూడు రోజులుగా ఢిల్లీలో యమునా నది నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో, హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని నెమ్మదిగా విడుదల చేయాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసినప్పటికీ, ఎగువన భారీ వర్షాలు నమోదు కావడంతో కిందకు నీటిని వదులుతున్నారు. దీంతో యమునా నది వరద ఉధృతిపై ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశం నిర్వహించింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఢిల్లీ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు ఆదివారం వరకు సెలవులను ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రకటించారు. అత్యవసర సేవలు మినహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇంటి నుంచే పని చేయాలని నిర్ణయించారు. ప్రైవేట్ కార్యాలయాలు కూడా వర్క్ ఫర్ హోమ్ చేయాలని సూచించారు. అవసరమైన సేవల వాహనాలు మినహా భారీ వాహనాలను రాకపోకలను రద్దు చేశారు.

సుశ్రుత ట్రామా సెంటర్ లోకి వరద నీరు..

నార్త్ ఢిల్లీలోని మెట్కాఫ్ రోడ్ లోని సుశ్రుత ట్రామా సెంటర్ లోకి వరద నీరు వచ్చి చేరింది. అయితే ఆస్పత్రిలో 40 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. ఇందులో ముగ్గురు పేషంట్లకు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. రోగులందరిని సుశ్రుత ట్రామా సెంటర్ నుంచి ఎల్ఎన్జెపి ఆస్పత్రికి తరలించారు. సౌత్ వెస్ట్ ఢిల్లీలోని చత్తాపూర్, ఐజీఎన్ ఓయూ, అయానగర్, దీరామండి, ఎన్సీఆర్ పరిధిలోని గుర్గామ్, మన్సీర్, ఇవేకాక సికిందరాబాద్, బులంద్ షేహర్, ఖార్జా, యుపిలోని పలు ప్రాంతాల్లో రాబోయే కొన్నిగంటలలో ఉరుములు మెరుపులతో కూడిన సాధారణ వర్షపాతం నమోదవుతుదయ్యే అవకాశం ఉందని రీజినల్ వెదర్ ఫోర్ కాస్ట్ సెంటర్ వెల్లడించింది.

10,11గంటలూ కరెంట్ ఇవ్వడంలే

= రేవంత్ ఏం అన్నారో తెలుసుకోకుండా ధర్నాలా? ఇకనైనా నాటకాలు కట్టిపెట్టండి :ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవ తెలంగాణ- భువనగిరి రూరల్

మంత్రి కేటీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామంటున్నారని, కానీ 10, 11 గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రిభువనగిరి మండలంలోని బండసోమారం సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. సబ్ స్టేషన్ లాగ్‌బుక్ వివరాలను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇంకా జీతాలు రాలేదని, బండ సోమవారం సబ్ స్టేషన్‌లో పని చేస్తున్న బాల నర్సయ్యను ఎలా బతుకుతున్నారని అడిగితే అప్పు చేసి బతుకుతున్నామని చెప్పాడని అన్నారు. కేసీఆర్, కేటీఆర్.. ఒకసారి బాల నర్సయ్య లాంటి వారి బాధలు వినాలన్నారు. రైతులకు 24 కరెంట్ అందడం లేదని, బండ సోమవారం సబ్ స్టేషన్ బుక్‌లో అన్ని వివరాలూ ఉన్నాయని, బీఆర్ఎస్ వాళ్లు పని లేక ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియాతో బీఆర్ఎస్ వాళ్లు కోట్లు సంపాదించారని, డబ్బులు ఇచ్చి ధర్నాలు చేయించారని ఆరోపించారు. 24 గంటల కరెంట్ అంటున్న మంత్రి కేటీఆర్‌ను బండ సోమవారం సబ్ స్టేషన్ నుంచి ప్రశ్నిస్తున్నానని అన్నారు. 10, 11 గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదని, మధ్యలో కట్ కూడా అవుతోందనారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 9 గంటల ఉచిత కరెంట్ అందించామనారు. దేశంలో ఉచిత కరెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్‌కు పెరిగిన ప్రజాదరణ చూసి ఓర్వలేక, ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందనారు. బీఆర్ఎస్ ధర్నాను అడ్డుకున్నారని మహబూబ్‌నగర్‌లో సబ్ మెజిస్ట్రేట్ భర్తపై దాడి చేశారని, ఆఖరికి కానిస్టేబుల్ పైనా దాడికి పాల్పడ్డారని, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడారో తెలియకుండా ధర్నాలు చేస్తారా? ప్రజలను ఇబ్బంది పెడతారా? నాటకాలు ఇకనైనా ఆపండి అని హెచ్చరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 24 గంటల ఉచిత కరెంట్ హామీని పెడతామని రాత్రే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్ కుమార్, నానం కృష్ణ గౌడ్, గోదా శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

హైకోర్టు సీజేకు వీడ్కోలు



నవతెలంగాణ హైదరాబాద్

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు హైకోర్టు ఫుల్ కోర్టు గురువారం వీడ్కోలు చెప్పింది. న్యాయవ్యవస్థకు ఆయన అందించిన సేవల్ని కొనియాడింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన నేపథ్యంలో ఆయనకు వీడ్కోలు తెలిపింది. భూయాన్‌ను హైకోర్టు న్యాయవాదుల సంఘం కూడా ఘనంగా సత్కరించింది. జస్టిస్ భూయాన్ దంపతులను జస్టిస్ నవీన్‌రావు దంపతులు సత్కరించారు. భూయాన్ శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు. కొత్త సీజేగా మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలక్ అరధే (కర్నాటక హైకోర్టు జడ్జిగా పని చేస్తున్నారు) నియమితులయ్యారు. కొత్త సీజే వచ్చే వరకు యాక్టింగ్ సీజేగా జస్టిస్ నవీన్‌రావు శుక్రవారం విధులు నిర్వహిస్తారు. అదే రోజు ఆయన రిటైర్ అవుతారు. ఆ వెంటనే యాక్టింగ్ సీజేగా జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి బాధ్యతలు స్వీకరిస్తారు.

హైకోర్టుకు లోకేష్‌కుమార్ హాజరు

లహైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సినీ హీరోలు వెంకటేష్, రానా, నిర్మాత సురేష్ బాబుకు నందకుమార్‌లకు చెందిన వివాదాస్పద భూమి విషయంలో బలవంతపు చర్యలు వద్దంటూ హైకోర్టు ఆదేశించినా ఆ భూమిలోని కట్టడాన్ని కూల్చివేయడంపై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఆ స్థలానికి సంబంధించిన వివాదం సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉందనీ, నందకుమార్ నిర్వహిస్తున్న డెక్కన్ కిచెన్ విషయంలో ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోద్దనే ఆదేశాల్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించింది. జీహెచ్ఎంసీ అధికారులు కిచెన్‌ను కూల్చివేశారని పేర్కొంటూ జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లో డబ్ల్యూ3 హాస్పిటాలిటీ సర్వీసెస్(నందకుమార్) ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను గురువారం జస్టిస్ కన్నెగంటి లలిత విచారించారు. విచారణకు పూర్వపు జీహెచ్ఎంసీ కమిషనర్ హోదాలో లోకేష్ కుమార్ విచారణకు స్వయంగా హాజరయ్యారు. తెలియక కూల్చివేత చర్యలు తీసుకున్నామన్న ఆయన జవాబుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఆదివారం కూల్చివేత చర్యలు తీసుకోరాదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా తెలియదా? అని ప్రశ్నించింది. ఈ నెల 28న జరిగే తదుపరి విచారణకు కూడా హాజరుకావాలని ఆయనతోపాటు ఇతర అధికారులను ఆదేశించింది.

కనీస వేతనం కంటే చాలా తక్కువే..

= దోపిడీకి గురవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు : అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు డా. బి.వి. విజయలక్ష్మి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం కంటే మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే వేతనం చాలా తక్కువ అని అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు డా.బి.వి.విజయలక్ష్మి అన్నారు. సకాలంలో వంట బిల్లులు, వేతనాలు చెల్లించక ప్రభుత్వం నిరంతరం వారిని దోపిడీకి గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రేమ్ పావని అధ్యక్షత గురువారం ధర్నా చేశారు.

ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 54,201 మందికిపైగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు, 28 లక్షల మందికిపైగా విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి విద్యార్థులకు సకాలంలో ఆహారాన్ని వండి పెడుతున్న కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి కూరగాయలు, కిరాణం సామాన్లు, కోడి గుడ్లు కొనుగోలు చేసి వంటలు చేస్తే, దానికి బిల్లులతోపాటు వేతనాలు కూడా ఐదారు నెలల వరకు ఇవ్వకపోతే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులు తీరక, కొత్త అప్పులు దొరక్క కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వంటలు చేస్తున్న సమయాల్లో గ్యాస్ లేకపోతే కట్టెల పొయ్యిల పొగతో కార్మికుల కంటి చూపు దెబ్బతింటోందని, కొన్ని సందర్భాల్లో వేడి గంజి మీదపడి కాళ్లు, చేతులు కాలిన ఘటనలు ఉన్నాయని చెప్పారు. అయినా ప్రభుత్వం వీరి సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ.. సంవత్సరన్నర కిందట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రూ.1000 గౌరవ వేతనాన్ని రూ.3000కు పెంచుతున్నట్టు ప్రకటించారని, ఇప్పటివరకు కార్మికుల ఖాతాలో జమకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్‌ల సాధనకు సమ్మెను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.. వేతనాలతోపాటు బిల్లులు 9 నెలలుగా పెండింగ్ ఉన్నాయని, పదే పదే అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం దక్కడం లేదని అన్నారు.

ఈ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, కార్యదర్శి నందూరి కరుణకుమారి, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు డి. కమల రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పూసల రమేష్, ఉపాధ్యక్షులు కోరిమి సుగుణ, కుంటల రాములు, దండు లక్ష్మణ్, చెన్నం దశరథం, కార్యదర్శులు బి.రాజేశ్వరి, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

ధరలను తగ్గించకుంటే కేంద్ర ప్రభుత్వం ఇంటికే : ఐద్వా



నవతెలంగాణ - మట్టెవాడ

కేంద్రప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించకుంటే మహిళలంతా బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని ఐద్వా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో కూరగాయల దండలతో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యవసర వస్తువుల ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేటప్పుడు ధరల నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తామని హామీనిచ్చి నేడు ఆ చట్టాన్ని కాలరాస్తోందన్నారు. దేశ వనరులు, సంపద, ఆర్థిక స్వావలంబనాన్ని, నిత్యవసర వస్తువులను సహితం అంబానీ, అదానీలకు ప్రధాని మోడీ కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చేటప్పుడు వంట గ్యాస్ ధర రూ.450 ఉంటే నేడు రూ.1250 ఉందన్నారు. నిత్యం వాడుకునే టమాటా, మంచి నూనెలు, అల్లం, ఎల్లిగడ్డ.. తదితర కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలు మూడు పూటలా తినే ఆహారాన్ని రెండు పూటలకే కుదించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రేషన్ షాపుల్లో నాలుగున్నర కేజీల బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటూ పేదలు తింటున్న తిండిపై ధరలు పెంచి మధ్య దళారీలకు దోచిపెట్టడం సరి కాదన్నారు. రేషన్ షాపుల ద్వారా కేరళ రాష్ట్ర ప్రభుత్వం 14 రకాల నిత్యవసర సరుకులు ఇస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళల ఆరోగ్యంపై అంతర్జాతీయ ఆహార సంస్థ ఆరోగ్య సంస్థలు వెంటనే సర్వేలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు తగ్గించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రేణుక, టి. భవాని, ఎం. సునీత, సుభద్ర, రాజేశ్వరి, ప్రీతి, శారద, రాజక్క, రాజ కళ, తదితరులు పాల్గొన్నారు.

గ్వాంటనామో వద్ద అమెరికా అణుజలాంతర్గామి

= ఖండించిన క్యూబా

పనామా : గ్వాంటనామో బే నౌకా స్థావరం వద్ద కొన్ని రోజుల పాటు అమెరికాకు చెందిన అణు జలాంతర్గామి తిష్టవేయడాన్ని క్యూబా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది అమెరికా యొక్క రెచ్చగొట్టే చర్యగా విమర్శించింది. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకూ అమెరికా జలాంతర్గామని నౌకా స్థావరంలో ఉందని క్యూబా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. నౌకాస్థావరంలోకి జలాంతర్గామి ప్రవేశాన్ని క్యూబా ప్రభుత్వం తిరస్కరిస్తుందని, ఇది అమెరికా రెచ్చగొట్టే చర్య అని, ఈ చర్య యొక్క రాజకీయ, వ్యూహాత్మక ఉద్దేశ్యాలు ఇంకా వెల్లడికాలేదని ప్రకటనలో పేర్కొంది. క్యూబా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా 121 ఏళ్లుగా గ్యాంటనామో బే అమెరికా నౌకా స్థావరం తమ దేశ భూభాగాన్ని ఆక్రమించిందని ఈ ప్రకటన తెలిపింది. ప్రస్తుత సమయంలో ఈ శాంతియుత ప్రాంతంలో నౌకా స్థావరం వద్ద అణు జలాంతర్గామి ఉండటానికి సైనిక కారణం ఏమిటి?, ఏ లక్ష్యంతో అక్కడ ఉంది?, ఏ వ్యూహాత్మక ప్రయోజనంతో ఉంచారు?.. అని ప్రకటన ప్రశ్నించింది. క్యూబాలో అమెరికా సైనిక ఉనికిని ఖండిస్తున్నామని, గ్వాంటనామోలో చట్ట విరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి ఇవ్వాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్నట్లు క్యూబా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన స్పష్టం చేసింది.

సమ్మెకు దిగనున్న ఇంగ్లండ్ టీచర్లు

లండన్ : ప్రభుత్వ రంగ వేతనాల పెంపుపై ఇంగ్లండ్ ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆ దేశంలో టీచర్లు సమ్మెకు దిగనున్నారు. సెప్టెంబరులో సమ్మె ప్రారంభించనున్నట్లు ఉపాధ్యాయుల సంఘం ఎన్ఎఎస్‌యుడబ్ల్యూటి వెల్లడించింది. తమ సభ్యుల్లో ప్రతీ పది మందిలో తొమ్మిది మంది సమ్మెకు అనుకూలంగా ఓటు వేసినట్లు తెలిపింది. సమ్మె విషయంపై మిగిలిన ఉపాధ్యాయ సంఘాలు ఎన్ఇయు, ఎన్ఎహెచ్‌టి కూడా త్వరలో నిర్ణయం తీసుకోనున్నాయి. వేతన పెంపు నిర్ణయం ఆలస్యంపై ఇప్పటికే ఉపాధ్యాయులు తమ ఆందోళనలను ప్రారంభించారు. ఈ నెల 5న లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మీదుగా పార్లమెంట్ స్క్వేర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. 'ఏ ఉపాధ్యాయుడు కూడా తన ఆరోగ్యం, శ్రేయస్సుకు హాని కలిగించే పరిస్థితుల్లో పని చేయాలని ఆశించకూడదు' అని ఎన్ఎఎస్‌యుడబ్ల్యూటి పేర్కొంది. లక్షలాది మంది ప్రభుత్వ రంగ ఉద్యోగుల వేతనాలు పెంచేందుకు స్వతంత్ర వేతన సమీక్షా సంస్థల సిఫార్సులను ఆమోదించాలా.. లేక సూచనలను తిరస్కరించాలా.. అనే అంశంపై ఇంగ్లండ్‌లోని రిషి సునాక్ ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. 2023-24 ఏడాదికి ఉపాధ్యాయులు 6.5 శాతం వేతన పెంపును పొందాలని, పోలీసు అధికారులు, జైలు అధికారులు, జూనియర్ డాక్టర్లు 6 శాతం లేదా అంతకంటే ఎక్కువ వేతన పెంపును పొందాలని స్వతంత్ర వేతన సమీక్షా సంస్థలు సిఫార్సు చేశాయి.

దేశంలో మొదటిసారి గ్రీన్ ప్రాపర్టీ షో

= హైదరాబాద్‌లో జులై 28 నుంచి 30 వరకు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ ప్రాపర్టీ షోను హైదరాబాద్ ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇండస్ట్రీ (సీఐఐ) అనుబంధ విభాగం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) హైదరాబాద్ చాప్టర్ కో చైర్మెన్ శ్రీనివాసమూర్తి, సీఐఐ-ఐజీబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.వెంకటగిరి, ఐజీబీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిత భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టేలా కొనుగోలుదారులకు అవగాహన కల్పించడం, ఆ దిశగా ప్రేరేపించడం తమ షో లక్ష్యమని తెలిపారు. ఈ ప్రదర్శనలో నిర్మాణ ఉత్పత్తులు, సేవలు, గ్రీన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీలను చూడవచ్చని చెప్పారు. ప్రదర్శన డెవలపర్లు, పర్యావరణ అవగాహన కలిగిన కొనుగోలుదారుల మధ్య సంబంధాలను మరింత పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐఐ తెలంగాణ చైర్మెన్ సి.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ ప్రాంగణం, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం తదితర నిర్మాణాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని తెలిపారు.

1000 కన్నా ఎక్కువ హోటళ్లను అందుబాటులోని తీసుకువస్తున్న ఓయో

నవతెలంగాణ - హైదరాబాద్

గ్లోబల్ హాస్పిటాలిటీ టెక్నాలజీ కంపెనీ ఓయో డిసెంబర్ 2023 నాటికి తన యాక్సిలరేటర్ ప్రోగ్రామ్లో భాగంగా 1000 %०% "న్నా ఎక్కువ హోటళ్లను తన భాగస్వామ్యంలో అందుబాటులోని తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. భారతదేశం వ్యాప్తంగా ఈ హోటళ్లను నిర్వహిస్తున్న 100 కన్నా ఎక్కువ మొదటి తరం హోటళ్లను జోడించాలని కూడా కంపెనీ యోచిస్తోంది. ఈసందర్భంగా ఓయో చీఫ్ మర్చంట్ ఆఫీసర్ అనూజ్ తేజ్ పాల్ వివరిస్తూ... తమ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ను ప్రారంభించినప్పటి నుంచి, తాము తమ హోటల్ భాగస్వాములతో వారి అభిప్రాయాలు, ఆందోళనలు, సూచనలను సేకరించేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. వారి ఉత్సాహం, వారి హోటల్ పోర్ట్‌ఫోలియో విస్తరణను స్వీకరించాలనే సుముఖత, తమ లక్ష్యాలను సాధించేందుకు తాము సరైన మార్గంలో ఉన్నామని తమ నమ్మకాన్ని బలపరిచాయని తెలిపారు. నోయిడాలోని డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీస్ యజమాని దీపక్ రానా మాట్లాడుతూ... తాను 2017 నుంచి ఓయోతో కలిసి పని చేస్తున్నానన్నారు. యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ తమకు వేగవంతమైన వృద్ధిని సాధించేందుకు, తమ ఆస్తుల పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేసేందుకు, నేటి అత్యంత పోటీతత్వ హాస్పిటాలిటీ ల్యాండ్స్కేప్లో వృద్ధి చెందడానికి తమకు సహాయపడిందన్నారు.

డిజిటల్ హెల్త్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కోసం దరఖాస్తుకు హైదరాబాద్ స్టార్ట్ అప్‌లకు ఆహ్వానం

నవతెలంగాణ - హైదరాబాద్

అగ్రగామి హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కంపెనీ అయిన మెడిక్స్ గ్లోబల్ డిజిటల్ హెల్త్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2023ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఛాలెంజ్ హెల్త్ టెక్ స్టార్ట్-అప్లు, ఇన్నోవేటర్లను మహిళల ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంలో ఆరోగ్య పరిష్కారాలను ఆహ్వానిస్తోంది. యాక్సెసిబిలిటీ ని పెంపొందించడం, ఆరోగ్య సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం, భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థ దీర్ఘకాలిక సాధ్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పరిష్కారాలపై పనిచేస్తున్న స్టార్టప్‌లను గుర్తించడం ఈ సవాలు లక్ష్యం. ఛాలెంజ్ కోసం ఎంట్రీలను సమర్పించడానికి చివరి తేదీ జూలై 21. ఈసందర్భంగా మెడిక్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిగల్ అట్జ్మన్ మాట్లాడుతూ... జాతీయ గణాంకాలు, తగ్గిన శ్రామికశక్తి భాగస్వామ్యం భారతదేశంలో మహిళలు, మానసిక ఆరోగ్యాన్ని పరిష్కరించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తున్నాయన్నారు. ఈ ప్రాంతంలో గణనీయమైన చర్యలు తీసుకున్నప్పటికీ, ఈ సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేయడం తమ సమిష్టి బాధ్యత అన్నారు. తమ డిజిటల్ హెల్త్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2023 ఈ సమస్యలను పరిష్కరించడానికి, వారి ఆఫర్లను విస్తరింప చేయడంలో సహాయపడే స్టార్టప్లు, ఇన్నోవేటర్ల కోసం ఒక వేదికను సృష్టిస్తుందన్నారు.

ఆఫ్‌లైన్ రిటైల్లో సంచలనాలు సృష్టించేందుకు సిద్ధమైన అర్జూ

నవతెలంగాణ - హైదరాబాద్

కన్స్యూమర్ డ్యూరబుల్ రిటైలర్ వ్యాపారాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దడానికి, వారి వ్యాపారాలు మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు అర్జూ ఇండియా సహాయం చేస్తుంది. భారతదేశంలో అత్యం త వేగంగా అభివృద్ధి చెందుతున్న బీటూబీ రిటైల్ టెక్ ప్లాట్ఫారమ్ అయినటువంటి అర్జూ ఇండియా తన ఫిన్టెక్ సర్వీసు ప్రో ఫైనాన్స్ ను ప్రారంభించినట్లు ప్రకటిం చింది. ఈ సందర్భంగా అర్జూ సీఈఓ ఖుష్ నుద్ ఖాన్ మాట్లాడుతూ... ఆఫ్లైన్ రిటైల్ కోసం అత్యాధునిక చెక్అవుట్ సొల్యూషన్ ను తీసుకొచ్చినందుకు తమకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. దీంతో మీ స్టోర్ శక్తివంతంగా మారుతుందన్నారు. వివిధ పద్ధతుల ద్వారా ఫైనాన్స్ అందించడానికి, చెల్లింపులు ఆమోదించడానికి వీలు కల్పిస్తుందన్నారు. రిటైలర్లకు సాధికారత కల్పిస్తూనే అర్జూ ప్రో ఫైనాన్స్ నుండి క్రెడిట్ షాప ర్ల కు కూడా అందించడం జరుగుతుందన్నారు.

శాంసంగ్ క్వాల్కామ్ స్నాప్ డ్రాగన్ 888తో గెలాక్సీ ఎస్21 ఎఫ్ఎస్ఈ 5జీ విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

శాంసంగ్ గెలాక్సీ ఎస్21 ఎఫ్ఎస్ఈ 5జీ కొత్త వేరియంట్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. క్వాల్కమ్ స్నాప్ డ్రాగన్ 888తో పని చేస్తుండగా, ఇది అత్యాధునిక స్ఎన్ఎం ప్రాసెసర్ను కలిగి ఉంది. యువ గెలాక్సీ అభిమానులకు శాంసంగ్ ఫ్లాగ్ షిప్ అనుభవాన్ని అందించేలా తయారు చేసిన గెలాక్సీ ఎస్21 ఎఫ్ఎస్ఈ 5జీ ప్రీమియం ఎస్ సిరీస్ ఫీచర్లతో పవర్-ప్యాక్ చేయబడింది. ఫ్లాగ్ షిప్ సైలిష్ హేజ్ ఫినిషింగ్, కంటికి ఆకట్టుకునే డిజైన్, శక్తివంతమైన పనితీరు, ఫ్లాగ్ షిప్ ప్రో-గ్రేడ్ కెమెరా, వేగవంతమైన పర్యావరణ వ్యవ స్థకనెక్టివిటీతో అభిమానుల ఇష్టమైన నేవీ వర్ణంలోనూ లభిస్తుంది. ఈ గెలాక్సీ ఎస్21 ఎఫ్ఎస్ఈ 5జీ సొగసైన 6.4- అంగుళాల ఎఫెచ్‌డీ ప్లస్ డైనమిక్ అమోల్డ్ 2ఎక్స్ డిస్ప్లే సూపర్ స్మూత్ 120హెడ్జ్ రిఫ్రెష్ రేట్, 240 హెడ్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, ఏఐ-ఆధారిత బ్లూ లైట్ కంట్రోల్తో డైనమిక్ స్కోలింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఇది వైర్లెస్ పవర్ షేర్, వైర్లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ 2.0తో వస్తుంది. 25 డబ్ల్యు సూపర్ ఫాస్ట్ ఛార్జింగ్కు మద్దతు ఇస్తుంది. ఇప్పుడు గెలాక్సీ ఎస్21 ఎఫ్ఎస్ఈ 5 ఫ్లాగ్షిప్ పవర్, స్పీడ్, పనితీరుతో రోజంతా ఇంటెలిజెంట్ బ్యాటరీ, 52, వై-ఫై 6 కనెక్టివిటీతో అందుబాటు లోకి వచ్చింది.

ఇండియా గోల్డ్ మార్కెట్ సిరీస్ చివరి అంకంను ప్రకటించిన ప్రపంచ స్వర్ణ మండలి

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచ స్వర్ణ మండలి (వరల్డ్ గోల్డ్ కౌన్సిల్) గోల్డ్ ఇన్వెస్ట్మెంట్ మార్కెట్ అండ్ ఫైనాన్షియలైజేషన్ అనబడే తమ.. ఇండియా గోల్డ్ మార్కెట్ సీరీస్ చివరి అంకంను ప్రకటించింది. నివేదిక ప్రకారం ఇండియా, ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం బార్, నాణెం మార్కెట్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈసందర్భగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్, ఇండియా ప్రాంతీయ ముఖ్య కార్యనిర్వహణాధికారి పిఆర్ సోమసుందరం మాట్లాడుతూ... శతాబ్దాల పాటుగా భారతీయుల గృహాల్లో కూడగట్టుకుపోయి నిలిచియున్న బంగారం పరిమాణం కొత్తగా ఎదుగుతున్న భారతదేశంలో ఒక గణనీయమైన పాత్రను పోషించే సంభావ్యతను కలిగి ఉందన్నారు. భౌగోళిక నివాసాలకు మార్పిడులు, ఆర్థిక చేకూర్పుకు డిజిటల్ ఆకాంక్ష, సమాజంలో మారుతున్న మహిళల పాత్ర, బలమైన పన్ను సమ్మతివహింపు కారణంగా సాంప్రదాయ గిరాకీ అంశాలు ఎదురీతను ఎదుర్కొంటున్నట్లు అనిపించినప్పటికీ, బంగారం బహుళ వాడకాలు అనేక సామాజిక, ఆర్థిక అవసరాలను తీరుస్తున్నందున అది స్థితిస్థాపకంగానే ఉందన్నారు. భారతదేశం తన సాంప్రదాయ వాతావరణంలో బంగారంతో ముడిపడి ఉన్న తీరు ఆచరణలో గృహ పరిజ్ఞానం గురించి ఎంతగానో చెబుతుంది, దానిని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక సందర్భంలో బంగారం విస్తృత నిల్వల్ని ఆర్థికీకరణ కోసం అంతే సమానంగా వినియోగించుకోవచ్చన్నారు.